కంచి ధర్మపురం టెనారస్ బెంగుళూరు
పట్టుచీరలకు
లక్ష్మీజనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ.

DAE ...
304445
విజయవాడ
బుధవారం
10-4-74
THE ANDHRA PATRIKA
Regd. H/VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 9
పుటలు : 4
వెల : 18 పైసలు

శుభ సమయములకు చక్కని బహుమతులు
ప్రతి బంగారు, వెండి వగైరా పాత్రల పైగం మా పేరు శ్రేష్ఠతకు పనితనమునకు మీరు పూచీ
బ్రిజ్‌పాల్ & కం.
ఆభరణాలు, గుడ్స్ బజారు, మద్రాస్-3.

పలురాష్ట్రాల్లో ఎన్. జి. ఓ.ల సమ్మె వైఫల్యం

గౌహతి, ఏప్రిల్ 9: అస్సాంలోని 85 మే మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తమ కోర్కెలకు మద్దతుగా నేడు ఒక రోజు సమ్మె జరిపారు.

అవసర ప్రాతిపదికపై కనీస వేతనం నిర్ణయించి అందరికీ 8.33 శాతం కనీస బోనస్, కేంద్ర నేత్రకు కరువుభత్యం, చౌక ధరకు ఆహార పదార్థాలు, నిత్యావసరవస్తువుల సరఫరాను కోరుతూ అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య పిలుపుపు పుర స్కరించుకొని ఈ సమ్మె జరిగింది.

కేరళ

త్రివేంద్రం, ఏప్రిల్ 9: కేరళ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో కొంతమంది నేడు సమ్మె జరిపారు.

త్రివేంద్రం నగరంలో పికెటింగ్ జరుపుతున్న 60 మంది ప్రభుత్వోద్యోగులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

ప్రభుత్వ సచివాలయం మాత్రం నేటి ఉదయం ఆధిక సంఖ్యాకులతో పని చేసింది.

తమిళనాడులో

మద్రాసు, ఏప్రిల్ 9: తమిళనాడులో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నేడు సమ్మెలో పాల్గొనలేదు.

తమిళనాడులో రెండు ఎన్. జి. ఓ. సంఘాలు వున్నాయి. ఒకటి సమ్మె పిలుపును బహిరంగసభలలో ఎలా ఎంటారు.

కర్నాటకలో సమ్మె విజయం

బెంగుళూరు, ఏప్రిల్ 9: ఎన్ జి ఓ.ల సమ్మె సందర్భంగా నేడు బెంగుళూరులోని ప్రభుత్వ కార్యాలయాలన్ని దాదాపు నిర్మానుష్యంగా కనిపించినవి.

మూడు లక్షల మంది సిబ్బందిలో అత్యధిక సంఖ్యాకులు సమ్మెలో పాల్గొన్నారని, సమ్మె పూర్తిగా విజయవంతమైనదని ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

బీహార్ లో

పాట్నా, ఏప్రిల్ 9 : పాట్నాలో ఎన్. జి. వో.ల సమ్మె దాదాపు పూర్తిగా జరిగినట్టు ఉద్యోగుల సమాఖ్యవారు చెప్పారు.

అయితే ఉదయం 10.45 గంటలకునవిగా లయంలో విధులకు దాదాపు 50 మంది ఉద్యోగులు హాజరైనట్టు అధికారవర్గాలవారన్నారు.

ఒరిస్సాలో

భువనేశ్వర్, ఏప్రిల్ 9 : ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నేడు సమ్మెలో పాల్గొనలేదు.

13 జిల్లా ఎన్. జి. వో.ల సమస్యల సంఘాలలో 11 సమ్మెకు వ్యతిరేకత తెలిపినందున, ఒరిస్సా ఎన్. జి. వో.ల సమ్మెలో చేరలేదని సంఘ నాయకులు చెప్పారు.



లోక్‌సభ, శాసనసభల ఎన్నికలకైన ఖర్చులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: 1971 లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం 9,55,44,708 రూపాయలను ఖర్చు పెట్టింది. 1972 లో శాసనసభలకు జరిగిన ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు రు. 8,87,88,950 లను ఖర్చు పెట్టాయి.

న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ నిలిరాజసింగ్ చౌధురి నేడు లోక్‌సభలో ఈ వివరాలన్ని వ్రాత పూర్వకంగా తెలియజేశారు.

లోక్‌సభకు ఎన్నికలకు రాష్ట్రాల వారీగా అయిన ఖర్చును అయన వివరిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో రు. 1,01,33,970. బీహార్‌లో రు. 1,54,89,806 లు, ఉత్తరప్రదేశ్‌లో 1.50 కోట్ల రూపాయలు, మహారాష్ట్రలో 1,10,76,724 రూపాయలు ఖర్చయినాయన్నారు. ఈ ఖర్చులో బీహార్ కాంగ్రెస్ అగ్రస్థానమని అయన చెప్పారు.

రాష్ట్ర శాసనసభల ఎన్నికల ఖర్చులో కూడా బీహార్ అగ్రస్థానం వహించినదని, అక్కడ రు. 1,47,68,153 ఖర్చయినదని ఆయన అన్నారు. పశ్చిమబెంగాల్ రు.1,30,53,484 ఖర్చుతో ద్వితీయ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ రు. 1,27,28,152 ం ఖర్చులో తృతీయ స్థానంలోనూ వున్నాయన్నారు. మహారాష్ట్రలో రు. 11760660 లు, గుజరాత్‌లో 11434704 ఖర్చయినాయన్నారు.

వచ్చేసారిలోక్‌సభఎన్నికలను, రాష్ట్ర శాసన సభల ఎన్నికలను ఒకేదఫా నిర్వహించే ప్రతిపాదన ఏదీ కూడా పరిశీలనలో లేదని అయన చెప్పారు.

పంచాయతీ భవనానికి నిప్పు

అహ్మదాబాద్, ఏప్రిల్ 9 : కచ్ జిల్లా లోని పల్లెటి విద్యాసాగర్ వద్ద గత అర్ధరాత్రి వేళ పంచాయితీ భవనానికి నిప్పు పెట్టి పోయిన కారణాల రాత్రి వద్దం కురిసించడానికి ప్రయత్నించిన మూకలను చెదరగొట్టడానికి సి. ఆర్. పి. దళం రెండు రౌండ్లు కాల్పులు జరిపింది. ఈ కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు. మరో వ్యక్తికి బుల్లెట్ గాయాలు తగిలినట్లు చెప్పబడుతోంది. ఇది పూర్తిగా మూకగా ఒక పోలీసు కానిస్టేబుల్‌కు బలమయిన గాయాలు తగిలాయి.

వల్లభ విద్యానగర్ మూడు కిలోమీటర్ల దూరంలో వున్న ఆనంద్ పట్టణంలో కూడా ఇట్టి పోకడలు కొన్నిచోట్ల జరిపినట్లు ఇద్దరు నాయకుడ్డారు. ఇప్పుడు అక్కడ పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

——:o:——

మద్రాసు, ఏప్రిల్ 9 : కాస్టిక్ సోడా తయారీక్షేత్రయోజనాల రంగంలో ఒక ఫ్యాక్టరీ ఎన్నూరులో నెలకొల్పబడుతుంది. దీనికి పెట్టుబడి రు 450 లక్షలు.

ఆంధ్రప్రదేశ్‌లో రు. 13 కోట్లు ఖర్చుతో 2 కొత్త ఫ్యాక్టరీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : ఏటా 15 వేల టన్నుల ప్రేలుడు పదార్థాలను ఉత్పత్తి చేసేందుకు రామగుండం వద్ద ప్రభుత్వ రంగంలో ఒక కర్మాగారాన్ని నెలకొల్పే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కేంద్ర గనుల మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో పై విషయం పేర్కొనబడింది.

ఈ కర్మాగారానికి రు. 6.05 కోట్లు ఖర్చు అగునని అంచనా. విదేశమారకద్రవ్యం రు. 1.14 కోట్లు ఖర్చు అవుతుంది. నిర్మాణం 30 మాసాలలో పూర్తి అవుతుంది. ప్రస్తుతం దేశంలో డైనామైట్ రంగంలో ఒకే ఒక ప్రేలుడు సామగ్రి కర్మాగారంవున్నది. ఆంధ్రప్రదేశ్‌లో అనేక నీటిపారుదల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల వలికి అవసరమైన ప్రేలుడు సామగ్రి సకాలంలో సరిగా లభించక ఇబ్బందులు ఏర్పడు తున్నవి. రామగుండంలో ఈ ఫ్యాక్టరీ పెడితే దేశంలో ప్రేలుడు సామగ్రి అవసరాలు చాలా వరకు తీరవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ఉష్ణోగ్రతగల కార్బొనైజేషన్ కర్మాగారాన్ని కేంద్ర గనుల శాఖ నెలకొల్పబోతున్నది. దీనికి రు. 7 కోట్లు ఖర్చు అగునని అంచనా. దీని నిర్మాణం కూడా 30 మాసాలలో పూర్తి అవుతుంది.

——:o:——

భారత్‌పట చెనాశతువైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : భారత్‌పట్ల, ఉపఖండంలోని ఇటీవలి పరిణామాల పట్ల చైనా వైఖరి తోడ్పడేవిధంగా లేదు.

భారత విదేశాంగమంత్రిత్వశాఖ 1973—74 వార్షిక నివేదికలో పై విషయం పేర్కొనబడింది.

గనుల అధికారులచే మైలవరం రాగిగనుల సందర్శన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

విజయవాడ, ఏప్రిల్ 9 : రాష్ట్రగనుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మూల కొండయ్య ఇప్పటికు 40 కిలోమీటర్ల దూరంలోగల మైలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఆయన వెంట గనుల ఇంజనీరు శ్రీ జైన్, గనులశాఖ ఉపకార్యదర్శి శ్రీ నిగమ్, గనుల శాఖ డైరెక్టర్ శ్రీ అప్పారావులు భారత ప్రభుత్వపు గనుల సహాయమంత్రి శ్రీ ఇనుగ్ మొదలైన అధికారులు గలరు. కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ గోవిందరావు వారి వెంట వెళ్లారు.

భారత్‌చే ముడి చమురు దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: ప్రతి మూడు నెలకు భారత్ 250 వేల టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకుంటుందని పెట్రోలియం రసాయనిక పదార్థాల శాఖ సహాయ మంత్రి శ్రీ షంషేర్‌జంగ్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

భారత విదేశాంగమంత్రి ఇరాన్ సందర్శించినప్పుడు కుదుర్చుకున్న ఒప్పందప్రకారం ఇరాన్ నుంచి ముడి చమురు సప్లయి ప్రారంభమయిందని, తొలగడ సప్లయి చేసిన దానికి ఇది అదనమని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పడించారు.

ఇటీవల అస్సాంలో కొత్త చమురు నిక్షేపాలు కనుగొనబడినవని కూడా ఆయన తెలియజేశారు.

పెద్దకుటుంబాలలో పిల్లల అనారోగ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: పెద్ద కుటుంబంలో కడసారి పుట్టేవారిలో ఆరోగ్యం సరిగా ఉండదు. కొన్ని సందర్భాలలో శిశువు త్వరగా మరణించడం జరుగవచ్చు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ డైరెక్టరు డాక్టర్ వి. టి. హెచ్.గుణరత్న నేడిక్కడ జరిగిన ఒక సదస్సులో పై విధంగా చెప్పారు.

కుటుంబంలో అయిదవ శిశువు మొదలుకుని పుట్టే పిల్లలలో మేధాశక్తి తగ్గిపోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన పరిశీలనలో వెల్లడైంది.

తక్కువ వ్యవధిలో కాన్పులవస్తే, తల్లికి పిల్లకు కూడా ఆరోగ్యం సరిగా ఉండదు. పెద్ద కుటుంబాలలో పిల్లలు బలహీనంగా ఉండటం, పెరుగుదల సరిగా లేక పోవడం, అంటు వ్యాధులు శీఘ్రంగా రావడం జరుగుతూ ఉంటుందని డాక్టర్ గుణరత్న వివరించారు.

అధికోత్పత్తి ప్రయోగాలలో ఎకరానికి 40 బస్తాల వరిపంట

మచిలీపట్నం, ఏప్రిల్ 9 : 1974 రబీ పంటకాలంలో కృష్ణాజిల్లాలో అధికోత్పత్తి సమూహానికై వరి వేయబడిన పొలాలలో ఎకరానికి 3010 కిలోలు 40 బస్తాల వరి పండింది. కైకలూరు తాలూకాలోని బొడ్డుపాడులో యీప్రయోగం జరిగినట్లు వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఆశీర్వాదం తెలియజేశారు.

జిల్లాలో హుస్సేన్‌పాలెం, గొల్లపాలెం, ముంజులూరు, పెదగొన్నూరు మచిలీపట్నం మొదలైన ప్రాంతాలలో యీ ప్రయోగాలు జరిగాయి.

స్వ.వి.

——:o:——

మద్రాసు, ఏప్రిల్ 9 : వేసవి ప్రయాణికుల రద్దీని తగ్గించడానికిగాను మద్రాసు—బొంబాయిల మధ్య ఏప్రిల్—మేనెలలో ప్రతివారం స్పెషల్ రైళ్లు నడుపుతున్నారు.

ఇండోర్‌లో బంద్ సందర్భంగా అల్లర్లు : బాష్పవాయు ప్రయోగం

ఇండోర్, ఏప్రిల్ 9 [illegible] ప్రభుత్వోద్యోగుల సమ్మెలోపాటు [illegible] ప్రారంభమైన మధ్యప్రదేశ్ బంద్ సందర్భంగా నేటి ఉదయం ఇక్కడ మిల్లు ప్రాంతాలలో అల్లర్లకు దిగిన సంఘటనను చెదరగొట్టడానికిపోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

కొందరు మిల్లు కార్మికులు పనిలోకి పోకుండా గుంపులు నిర్మించినట్లు పోలీసు వర్గాలవారు చెప్పారు.

ఇండోర్‌లోని ఆరు జవుళి మిల్లులలో నాలుగింటిలో పని స్తంభించి పోయిందని, రెండింటిలో పాక్షికంగా పని దెబ్బ తిన్నదని తెలుస్తోంది.

లధిక ధరలు, ప్రభుత్వ వేతన విధానానికి నిరసనగా జరిగిన ఈ బంద్ దృష్ట్యా ఇతర పారిశ్రామిక సంస్థలలో కూడా పని కుంటుపడిందని అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

——:o:——

పాట్నాలో విద్యార్థుల తరిమివేత

పాట్నా, ఏప్రిల్ 9 : పశ్చిమ పాట్నాలో సచివాలయం సమీపాన హార్డింజు పార్కువద్ద సమావేశమయిన విద్యార్థులను యువజనులను పోలీసులు నేటి ఉదయం తరిమివేశారు.

విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యులు నల్గురు, సహా ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

ప్రభుత్వాన్ని స్వయంచేసే [illegible] ప్రకారం సచివాలయం వద్దకు పూరేగింపుగా వెళ్లడానికి విద్యార్థులు, యువజనులు పార్కు వద్ద సమావేశమయినారు.

ఇద్దరు ప్రెస్‌ఫోటోగ్రాఫర్లపై పోలీసులు చేయిచేసుకొని కెమెరాను ధ్వంసం చేశారని కార్యాచరణ సంఘం వర్గాలవారు చెప్పారు.

విద్యార్థులు ఎంత శాంతియుతంగా ఉన్నప్పటికీ వారిని రెచ్చగొట్టాలనే ఉద్దేశంతోనే పోలీసులు ఉన్నట్లు కన్పిస్తోందని బీహార్ రాష్ట్ర యువజన సభ ప్రధాన కార్యదర్శి శ్రీ లభునాథగుప్తా ఆరోపించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఏప్రిల్ 6న హైదరాబాద్ వచ్చినప్పుడు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు స్వాగతమిచ్చినప్పటి ఫోటో

కేరళనుంచి ఆంధ్రకు విద్యుచ్ఛక్తి సరఫరాకు ఆరురోజులుగా అంతరాయం

(స్వరేదు విలేఖరి)

గుంటూరు, ఏప్రిల్ 9: అయిదవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కోసం 413 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టడం జరుగుతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ ఉ. రాజారాం నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి (రు.1100 కోట్లు) లో విద్యుచ్ఛక్తి రంగానికి 40 శాతం మొత్తం కేటాయించబడినదని అయన చెప్పారు. దీనికిలోకు 50 కోట్ల రూపాయలు మేర ఖర్చు కాగల పథకాలను కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ విద్యుదీకరణ సంస్థకు సంపేసినదని, ఈ సభలావల్ల విద్యుచ్ఛక్తి పొదుపు పోవడం ఆరు శాతం తగ్గి ఏటా 40 కోట్ల రూపాయలు ఆదా కాగలదని అయన అన్నారు.

కేరళ మనకు రోజుకు రెండు లక్షల యూనిట్లు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తోందని, ఈ విద్యుచ్ఛక్తి తమిళనాడు గుండా రావలసి వున్నదని, కాగా గత ఆరు రోజులుగా తమిళనాడు ఈ విద్యుచ్ఛక్తిని మనకు అందజేయడం లేదని ఈ విషయం గురించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడవలసినదని అయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి సరిస్థితి 1976—77 నాటికి బాగా మెరుగుపడగలదని, అప్పటికి పెక్కు కొత్త విభాగాలు పని చేయటం ప్రారంభం కాగలదని అయన చెప్పారు. విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ఇంకేమాత్రం అంతరాయం అనేది లేకుండా వున్నట్లయితే వాణిజ్యపరంగా పరిశ్రమలు అభివృద్ధి చెందడం జరుగుతుందని అయన తెలిపారు.

శ్రీ రాజారాం ఆ తర్వాత గుంటూరు వాణిజ్యమండలి సమావేశంలో హాజరైనప్పుడు పొగాకు పరిశ్రమకు విద్యుచ్ఛక్తి కోటా గురించి సుదీర్ఘంగా తమిళనాడు రోజులుగా తమిళనాడు ఈ విద్యుచ్ఛక్తిని మనకు అందజేయడం లేదని ఈ విషయం గురించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడవలసినదని అయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి సరిస్థితి బాగా మెరుగుపడగలదని అయన అన్నారు.

ప్రధానిపదవి దుర్వినియోగం: రామమూర్తి విమర్శ

విజయవాడ, ఏప్రిల్ 9: మార్క్సిస్టు పార్టీ పై అసత్య ఆరోపణలు చేయటానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ పదవిని దుర్వినియోగం చేస్తున్నారని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. రామమూర్తి నేడు నిరసించారు.

దేశంలో అరాచకత్వాన్ని సృష్టించటానికి అతివాద పార్టీల్లో తీవ్రవాదులు, మితవాద పార్టీల్లో తీవ్రవాదులు కలిసి కుట్రపన్నుతున్నట్లు ప్రధాని ఇటీవలి ఆరోపణతో జరిగిన బహిరంగసభలో చేసిన ప్రకటనను దృష్టిలో పెట్టుకుని శ్రీ రామమూర్తి పై విమర్శ చేసినట్లు కనిపిస్తున్నది.

తీవ్రవాదులే దేశంలో అరాచకానికి కారణమైతే గుజరాత్ సంఘటనలకు కారకులెవరు? అని శ్రీ రామమూర్తి ప్రశ్నించారు.

1971 లో దేశంలో ఇందిరా దుమారం వుంది కాని యిప్పటి పరిస్థితి వేరు. దేశంలో ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఎక్కడచూసినా సమ్మెలు బంద్‌లు జరుగుతున్నాయి అని మార్క్సిస్టు పార్టీ నాయకుడు అన్నారు.

ఉత్పత్తి పెరిగితే ధరలు తగ్గుతాయన్న సిద్ధాంతాన్ని అయన అంగీకరించలేదు. తమ తమ లాభాలను చూసుకునే ఉత్పత్తి ఎంత చేయాలో నిర్ణయించుకుంటారు. ఆయన అంటూ యీ సంవత్సరం మునెన్నడూ లేనంతగా 72 లక్షల టన్నులబియ్యం ఉత్పత్తి అయినప్పటికీ ధరలు తగ్గలేదు శ్రీ రామమూర్తి అన్నారు.

భారత్, బంగ్లా. పాకిస్తాన్ మధ్య ఒప్పందం ఖరారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ విదేశాంగ మంత్రుల చర్చలు నేటితో 8 గంటలకు ముగిశాయి.

చర్చలు ముగిసిన వెంటనేవారు ఒప్పందంపై సంతకాలు చేశారు.

తొలివార్తలు

మూడు దేశాల విదేశాంగమంత్రులు నేటి ఉదయం సమావేశాలు నిన్న కుదిరిన ఒప్పందం ఖరారు గురించి సంభాషణలు జరిపారు. ఇది నేటి మధ్యాహ్నం సమావేశంలో ఖరారు అయితే దీనిపై సంతకాలు జరుగుతాయి.

195 మంది పాక్ యుద్ధ ఖైదీల సమస్య బంగ్లాదేశ్‌తో మిగిలి వున్న పాక్ ఆస్తి యుల తరలింపు సమస్యల పై నిన్న మూడు పర్యాల మధ్య అంగీకారం కుదిరినట్లు ప్రకటించబడింది.

నేటిరాత్రి 8 గంటలకు ఒప్పందంపై అధికార ప్రకటన వెలువడుతుందని శ్రీ స్వరణ్‌సింగ్ పత్రికావారితో చెప్పారు.

ముగ్గురు విదేశాంగమంత్రులు ఇంతవరకు 9 సార్లు సమావేశాలై సంభాషణలు జరిపారు. ఒప్పందంపై సంతకాలు చేయడానికి ముందు రష్యా ప్రభుత్వాల నుంచి అనుమతి రావడం కోసం పాక్, బంగ్లాదేశ్ ప్రతినిధులు వేచి వున్నారని తెలియవచ్చింది.

పాక్ ప్రతినిధివర్గాన్ని తీసుకు వెళ్లడానికి రావల్పిండినుంచి ప్రత్యేక విమానం ఢిల్లీ వచ్చింది.

భారత్‌కు విదేశీ సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: 1974 మార్చితో అంతమయ్యే సంవత్సరంలో భారతకు 1172 కోట్ల రూపాయలు మేరకు విదేశీ ఋణాలు వాగ్దానాలు చేయబడినట్లు అధికారయుతంగా తెలియవచ్చింది.

దీనిలో 440 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకుకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి సంఘం నుంచి 80 కోట్ల రూపాయల మేరకు చోస్కోస్లావాకియా నుంచినుగా మొత్తం భారత్ సహాయకరణాల బృందం నుంచి అభిస్తుంది.

కేరళ నుంచి ఆంధ్రకు విద్యుచ్ఛక్తి సరఫరా ఆరురోజులుగా అంతరాయం

(స్వరేదు విలేఖరి)

గుంటూరు, ఏప్రిల్ 9: అయిదవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కోసం 413 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టడం జరుగుతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ ఉ. రాజారాం నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి (రు.1100 కోట్లు) లో విద్యుచ్ఛక్తి రంగానికి 40 శాతం మొత్తం కేటాయించబడినదని అయన చెప్పారు. దీనిలోకు 50 కోట్ల రూపాయలు మేర ఖర్చు కాగల పథకాలను

లంచాలు తీసుకొంటుండగా ఇద్దరు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ఒక యు. డి. సి. అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9 : హైదరాబాద్ జిల్లాలోని వ్యవసాయేతర మదింపు తహసీల్దారు కార్యాలయానికి చెందిన యిద్దరు స్పెషల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు షేక్‌దావుద్ అబ్‌జల్‌హుస్సేన్‌రజ్వీలు లంచం తీసుకొంటూండగా యీవారం అవినీతినిరోధకశాఖ వారు పట్టుకున్నారు. శ్రీ సోమేశ్వరరావు అనే వ్యక్తిని బలవంతంచేసి అతడి నుంచి 1500 రూపాయలు లంచం తీసుకొంటుండగా పట్టుకున్నారు.

ఇద్దరు రెవిన్యూ యిన్‌స్పెక్టర్లు మార్చి 22న శ్రీ సోమేశ్వరరావుకు వ్యవసాయేతర భూముల మదింపు పన్ని మొత్తం 8 వేల రూపాయలు చెల్లించవలసిందిగా నోటీసు పంపారు.

ఆ తరువాత శ్రీ సోమేశ్వరరావుకు వారు

(మిగతా 3 వ పేజీలో)

అవార్డులు
ఊర్వశి.....1968
ఊర్వశి.....1973
ఆంధ్ర పత్రిక.....1973
ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్...1973

ప్రేక్షక మహాశయులకు ధన్యవాదాలు
మా "తులాభారం" చిత్రం విడుదల సందర్భంలో మాయూనిట్‌తో పాటు అన్ని ముఖ్య కేంద్రాలలోనూ మిమ్మల్ని స్వయంగా కలుసుకోబోతున్నందుకు ఆనందిస్తున్నాము.
ఇట్లు
మీ...బలం-శారద

బలం సమర్పించు శ్రీరమణ చిత్రాల
తులాభారం
దర్శకత్వం: నాగాభరణయులు
ఫిల్మ్స్

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. చైత్ర బ. చవితి : 1974 వ సం. ఏప్రిల్ 10 బుధవారం బుధ : బ. చవితి : రా. 1.18, అనూరాధ: తె. 4.25, వర్జ్యం: ఉ. 7.13 మొదలు 8.55 వరకు.

1974 వ సం. ఏప్రిల్ 11 గురువారం గురు : బహుళ పంచమి: రా. 2.45, జ్యేష్ట: 24.00, వర్జ్యం: ఉ. 10.30 మొదలు 12.14 వరకు.

కీ॥శే॥ శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరపర యిప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుటకిని
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. చైత్ర బ. చవితి: బుధవారం

ఎగుమతుల సమస్యలు

—:o:—

అంతర్జాతీయ వాణిజ్యంలో మన దేశం పరిస్థితి ఎంత క్లిష్టంగా వుందో లోక్‌సభలో వాణిజ్యమంత్రి ప్రొఫెసర్. ఛటోపాధ్యాయ వెల్లడించిన అంశాలనుబట్టి వెల్లడి అవుతూవుంది. 1972—73లో మొదటి పదినెలల్లోను రు 1961 కోట్లు విలువగల సరుకులు మన దేశంనుంచి ఎగుమతి అయితే 1973–74లో అదే కాలంలో రు 1921 కోట్లు విలువగల సరుకులు మాత్రమే ఎగుమతిజరిగాయి. హెచ్చుగా ఎగుమతులు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలన్నీ అంతర్జాతీయంగా నూనెల ధరల పెరుగుదలవల్ల విఫలమైనాయి. అంతర్జాతీయవాణిజ్యంలో వచ్చిన లోటును తగ్గించుకోవాలన్నా, ఆర్థికాభివృద్ధికి అవసరమైన కీలకమైన ముడిపదార్థాల దిగుమతులు చేసుకోవాలన్నా, అయిదవ ప్రణాళిక లక్ష్యాలను సాధించాలన్నా, మన దేశంనుంచి ఎగుమతులను ఇంకా పెంచుకొనడం 'మినహా మరొక మార్గం లేని మాటనిజం. ఇప్పటికే మనదేశంనుంచి ఎగుమతులు హెచ్చుగా జరుగుతున్నాయి. గత ఏడాదికంటె తేయాకు,కాఫీ,రబ్బరు, జనపనార, తోలువస్తువులు, జీడిపప్పు చేనేతవస్త్రాలు వగైరాల ఎగుమతులు పెరిగినట్టు వాణిజ్యమంత్రి వివరించిన అంకెలనుబట్టి స్పష్టం అవుతూవుంది. అయితే ఈ అంకెలలో గమనార్హమైన అంశం ఈ ఎగుమతుల కిమ్మతు. వానికి అంతర్జాతీయమార్కెట్‌లో లభిస్తున్న తక్కువ ధరలు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందినదేశాలు చాలా తక్కువరేట్లు చెల్లించి ఈ ప్రాథమిక సరుకులను దిగుమతి చేసుకుంటూ,తమ పారిశ్రామిక వస్తువులను హెచ్చురేట్లకు ఎగుమతి చేస్తున్నవనే విమర్శలు అంతర్జాతీయ ఆర్థిక సభలలో తరచుగా వినవస్తున్నవి. ఈ విధానంవల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు విపరీతంగా నష్టపోతున్నవనే ఆరోపణలుకూడా జరుగుతున్నాయి. పారిశ్రామిక వస్తువులకు — ప్రాథమిక వస్తువులకు ధరలలో వున్న వ్యత్యాసాలు తగ్గించడం అవసరమని బడుగుదేశాలన్నీ కోరుతున్నాయి. అమెరికా, రష్యా, కెనడా దేశాలు తమ ఆహారధాన్యాలను హెచ్చుధరలకు అమ్ముచూపుతున్నప్పుడు, అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడా తమ ప్రాథమిక ఎగుమతులకు హెచ్చుధరలు ఎందుకు కోరకూడదని ప్రశ్నిస్తున్నవి. ఆరబ్‌దేశాలు చమురుధర పెంచినవిధంగానేతాము కూడా ధరలు పెంచడం బేసబబు కాదంటున్నవి. ఉదాహరణకు భారత దేశపు తేయాకు, జనపనార, ముడి ఇనుము ధరలు పెంచినప్పుడు విదేశీ వాణిజ్యంలో కానవస్తున్న లోటు భర్తీ కాగలదని ఉదాహరిస్తున్నవి. ఈ వాదనలో బలం ఎంతగావున్నా, అంతర్జాతీయంగా ఇందుకు అనుకూలమైన వాతావరణం అవసరం. అది ఏర్పడేలోగా ఎగుమతుల పెంపుదలకు కృషి చేయక తప్పదనేది నిస్సందేహం. భారత్‌నుంచి ఎగుమతులు పెంచడానికి ఎగుమతి బ్యాంకును నెలకొల్పాలని, ఇంకా రకరకాల ఎగుమతి సంస్థలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నట్టు వాణిజ్యమంత్రి వెల్లడించారు. కాని ఈ ఆలోచనలు త్వరగా కార్యరూపం పొందడంలేదు. మన దేశం నుంచి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి పొగాకు ఎగుమతికి సంబంధించిన వసతులలో విపరీతమైన ఆలస్యం జరుగుతూవుంది. పొగాకు రైతుల ప్రయోజనాల రక్షణకు ఒక మార్కెటింగ్—అభివృద్ధిబోర్డు కావాలన్న సూచన చాలాకాలంగా వుంది. ఈ బోర్డును ఏర్పాటు చేయాలన్న నిర్ణయం రెండేళ్ళనాడు జరిగింది. కాని ఆ బోర్డు ఇంత వరకు ఏర్పడలేదు. ఈ ధోరణి ఎగుమతులు పెంచడానికి ఎంత మాత్రం సహాయకారి కాబోదు.

పరీక్షలు-వ్యవహారికభాష-2

శ్రీ రాళ్ళబండి శ్రీ రామశాస్త్రి

సంకీర్ణ సమాసాలు (హైబ్రిడ్ కాంపవుండ్స్)

సంస్కృత పదాలూ తెలుగు పదాలూ సమసింపనీ, అలా సమసింప చెయ్యటం దోషమనీ వ్యాకరణాలు చెప్తున్నాయి. వీటికే దుష్ట సమాసాలనీ లేక అరిసమాసాలనీ పేరు పెట్టారు. వారి సిద్ధాంతం ప్రకారం అన్య భాషా పదా లేవీ కూడా కలవకూడదు. కాని వినసొంపుగా వున్నప్పుడు పరాయి పదాలు తెలుగు పదాల్తో కలిసినా పరవాలేదు. దిన చెచ్చము, ప్రాణగొడ్డము, శ్రీదయితుడు లాంటి సమాసాలను మిశ్రమ సమాసాలనే బురఖా వేసి ఒప్పుకున్న వాళ్ళు అనేకమంది, ప్రతిఒక్కరు, రాజమపాలు అలాంటి సమాసాల్ని అంగీకరించటానికి ఆభ్యంతరమేమిటో తెలియదు. నటనా, ఎన్నిక, రచ్చ భజన, సమాజ ఒనరులు మొదలయిన సమాసాల్ని విద్యార్థులు వాడటం సైవాటి సామ్యం వల్లనే.

ఇవే కాకుండా అరబ్బీ మొదలయిన అన్యదేశ భాషా పదాల్ని చూడండి. కిటికీ తలుపు, గులాబి పువ్వు, తెల్లకాగితము—సామ్యం వల్లనే 'స్వల్ప వాయిదా' అనే సమాసం వాడి వుండవచ్చు.

వ్యవహారిక పదాలు మాండలిక పదాలు

మహాకవులు రాసే కావ్యాల్లోనే సమకాలిక వ్యవహారిక పదాలూ, మాండలిక పదాలూ దొర్లుతున్నాయి. అవి క్షంతవ్యాలైతే విద్యార్థులు రాసే పరీక్ష పేపర్లలో వాడుక పదాలూ, మాండలిక పదాలూ దొర్లటంలో వింతలేదు. ఎవరూ కూడా వీటి నుంచి తప్పించుకోలేరు. వీటిని దోషాలుగ పరిగణించటం అనవసరం.

అటను, ఇటను, కూడా, కోసం, నుంచీ, వల్ల, ఎన్నో, చాలా—లాంటి పదాలు దొర్లినంతమాత్రంలో ఖంగారు పడాల్సిన పనిలేదు.

'ఇలా, జుత్తు' అనే రెండు పదాలూ విశాఖపట్నం మాండలికాలు, బేడలు మొదలయిన పదాలు నెల్లూరు మాండలికాలు. విద్యార్థుల సొంత మండలంలో వాడుకలో వున్న పదాలు వాళ్ళ పేపర్లలో దొర్లటం సహజం. అంతమాత్రాన వాటిని దోషాలుగా ఎంచక్కర్లేదు.

ప్రతిదేయ పదాలు

ప్రతిదేయ పదాలు లేని భాషటూ లేదనే చెప్పాలి. 13వ శతాబ్దం నించీ వచ్చిన కావ్యాల్లో అరబ్బీ, ఉర్దూ, పారశీ, మరాఠీ, ఇంగ్లీషు, ఫ్రెంచి, బుడతకీచు పదాలు చోటు చేసుకున్నాయి. పరిసర భాషల ప్రభావం కూడా తెలుగు భాషపై ప్రసరించింది. అలాంటప్పుడు విద్యార్థుల పరీక్ష పేపర్లలో ప్రతిదేయ పదాలు దొర్లటంలో దోషం లేదు. వాటిని కొటేషన్స్‌లో వుంచాల్సిన అవసరం కూడా లేదు. కలము, మామూలు, రోజు—లాంటి పదాలు రాస్తే ఒప్పుకున్న వారు పేపరు, రోడ్డు, స్కూలు—లాంటి పదాలు రాస్తే ఎందుకు ఒప్పుకోలో వాళ్ళకే తెలియాలి. సంస్కృత పదాలు కూడా తెలుగు భాషకు పరాయి పదాలే కదా! కాకపోతే ఇవి మిగిలిన వాటికంటే హెచ్చు మోతాదులో తెలుగులోకి ప్రవేశించాయి.

వాక్యరచనలో తబ్బిబ్బులు :

ద్రావిడ భాషల వాక్యం చాలా చిన్నది. సమాన రచన, దీర్ఘవాక్య రచన సంస్కృతం నుంచి ఎరువు తెచ్చుకున్న ప్రక్రియ. మంచి మంచి పదాలూ, పదబంధాలు ఉపయోగించి రాయటం బాగానే వుంటుంది కానీ అస్థానాలుకి రాని విద్యార్థులు కూడా అలా రాస్తే గానీ మార్కులు రావనే నిబంధన వుండటం వల్ల వాళ్ళు నానాయాతనా పడి వాక్యాన్ని యెక్కడో మొదలెట్టి యెక్కడో తేల్చటం, మధ్యలో అవేకవోట్ల తప్పటడుగులు వెయ్యటం గమనార్హం. ఇలా కాకుండా వాళ్ళు చిన్న చిన్న వాక్యాల్తో వ్యాసం రాస్తే శైలీ, స్థాయీ తగ్గాయనే నెపంతో మార్కులు తగ్గించటం సమంజసమా! సుదీర్ఘ వాక్య రచన తెలుగు భాషకు సహజమా! ఈ కింది వాక్యాల్ని చూడండి.

1. మన గ్రహమునకు మనుష్యులు ఎక్కువైన కొంది పుజ్జిగ పల్లగ అయినట్లు మనకు సరియైన ఆహారము దొరకక పోవుట ఎలన ఇతర దేశములలో ప్రజలు శ్రమపడలేదు.

2. నాకు ఈ పద్యము నేను పరదేశము పోవుచుండగా శివుడు దాన్ని రచించి దీనిని రాజ్యసభలో జదువుము నీకు మాటులు లభించును అని చెప్పెను.

3. మానవ ధైనందిన జీవితంలో ఆహార సమస్య ప్రతి ఒక్కరు ఈ ఆహార సమస్య యందు ప్రతిఒక్కరు ఆసక్తి చూపవలెను.

4. ఇదుకు ప్రతిపలంగా వచ్చే సంవత్సరం పంట కూడా దెబ్బతిన్నది.'

పై వాక్యాల్లో చిన్నా పెద్దా వాక్యలున్నాయి. చిన్నవాక్యాల్లో కూడా తబ్బిబ్బులున్నాయి. మూడో వాక్యంలో పునరుక్తి దోషం వుంది. నాలుగో వాక్యంలో క్రియా భూతికాలంలో కనిపిస్తోంది.

'రిడండెంట్స్'

ఒక అర్థం ఇస్తూటానే కొక పదం నరిపోతూ వుండగా ఇంకో పదాన్ని కూడా వాడటాన్ని 'రిడండెన్సీ' అంటారు. దీనికి 'అతిశబ్ద ప్రయోగం' అనే అర్థం నిఘంటువులో కనిపిస్తోంది. 'అగ్గి నిప్పు, పేపరు కాగితం' లాంటి పదాలు వాడుకలో చాలా కన్పిస్తున్నాయి. వీటి సామ్యం వల్లే 'మహాగొప్ప, చాటు మరుగు, హిమాలయపర్వతం, బయలు వెలుపటెను' అనే ప్రయోగాలు కన్పిస్తున్నాయి.

ఏతావాతా చెప్పొచ్చే దేమిటంటే సరియైన విషయాన్ని అందించకపోవటం లాంటి దోషాలు తప్పిస్తే మిగిలిన తడబాటు గ్రాంథిక భాషలో రాయటం వల్లే దొర్లుతున్నాయి. వ్యవహారిక భాషలో రాస్తే ఈ సమస్యే ఉండదు.

(అయిపోయింది)



ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఏప్రిల్ 7వతేదీన హైదరాబాద్‌లోని హిందూస్థాన్ కేబుల్స్ కర్మాగారానికి ప్రారంభోత్సవం జరిపినఅనంతరం కర్మాగారంలోని వివిధశాఖలను చూసినప్పటి చిత్రం

జూనియర్ లెక్చరర్ల జీతాల స్కేళ్ళు: తెలంగాణా అధ్యాపక సంఘం విజ్ఞప్తి

(స్వ॥ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 9 : జూనియర్ లెక్చరర్ల జీతాలు స్కేళ్లని సవరించడంలో ప్రభుత్వం తీవ్రమైన జాగు చేస్తున్నందుకు రెండు రోజుల పాటు చర్చలు జరిపిన తెలంగాణా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర మండలివారు, తమ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

జూనియర్ లెక్చరర్‌లకు కూడా రు 300—600 స్కేలు ఇవ్వ 1969లో ఏర్పడిన వ్యత్యాసాన్ని తొలగించాలని యీ సంఘపు రాష్ట్రమండలి ప్రభుత్వానికి ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసింది.

జూనియర్ లెక్చరర్‌ని అసిస్టెంట్ లెక్చరర్‌గా ప్రమోట్ చేయాలని, అసిస్టెంట్ లెక్చరర్‌ల పదవులకు ప్రమోషన్ కావటానికి జూనియర్ లెక్చరర్ సర్వీసును ముందటి నిబంధనగా పేర్కొనటం జరగాలనీ యీ సంఘపు రాష్ట్ర మండలి ప్రభుత్వాన్ని కోరింది.

తంగా నిర్వహిస్తున్నందుకు ప్రిన్సిపాల్ శ్రీ చంద్రశేఖర్‌ను అభినందించారు.

శ్రీయుతులు ఎస్. వి. కృష్ణారావు, కె. వి. సుబ్బారావు ప్రసంగించారు. డాక్టర్ శ్రీమతి కె. శ్యామల బహుమతులు పంచారు. ప్రిన్సిపాల్ శ్రీ చంద్రశేఖర్ తల్లిదండ్రులకు కృతజ్ఞత తెలిపారు. శ్రీ బి. సామరాజు వందన సమర్పణ చేశారు.

ప్రగతినికేతన్ వార్షికోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 9 : ప్రగతి నికేతన్ వసతి విద్యాలయ (సూర్యారావుపేట) ఎనిమిదవ వార్షికోత్సవం కృష్ణాజిల్లా పోలీసు అధికారి శ్రీ హెచ్. జె. దొర అధ్యక్షతన జరిగింది.

ఆరుగురు విద్యార్థులతో ప్రారంభమై నేడు 600 మంది విద్యార్థులు 24 మంది ఉపాధ్యాయులతో పని చేస్తున్న ఈ విద్యాలయం ప్రగతిని, క్రమ శిక్షణను ప్రశంసించారు. ఇలాంటి ఆదర్శ పాఠశాల ఆవశ్యకతను వివరించారు.

ముందుగా ప్రిన్సిపాల్ శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కోటగిరి సీతారామమూర్తి, నివేదిక సమర్పించారు. వి. వి. నరసింహారావు (ఆంధ్రపత్రిక) తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతలను వివరించారు. డాక్టర్ టి. వి. ఎ. సుబ్రహ్మణ్యశర్మ బహుమతిప్రదానం చేశారు. శ్రీ కె. వి. రమణరావు, శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో వినోద కార్యక్రమాలు జరిగాయి. శ్రీ డి. ఎస్. సి. బోస్ వందన సమర్పణ చేశారు.

మారుతీనగర్‌లో ప్రగతినికేతన్ నర్సరీ స్కూలు వార్షికోత్సవం మేజర్ కె. రాజారెడ్డి అధ్యక్షతన జరిగింది. పాఠశాలను ఆదర్శవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రిన్సిపాల్ శ్రీ చంద్రశేఖర్‌ను అభినందించారు.

యంత్రంతో పనిచేసే ఇటుకల కర్మాగారం ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

ఖమ్మం, ఏప్రిల్ 9 : స్వయం ఉపాధి పథకం క్రింద యంత్ర సహాయంతో పనిచేసే ఇటుకల కర్మాగారానికి, ఖమ్మం జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి మచుగొండవద్ద ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకాన్ని శ్రీ సి. ఎస్. కె. శేఖరం చేపట్టారు. పథకానికి మొత్తం రు.1.37 లక్షల వ్యయం అయింది.

నెలకి రు 2.5 లక్షల విలువైన ఇటుకలని తయారు చేయగల స్థోమతతో ఇది ఏర్పాటయింది.

—:o:—

వెండి, బంగారం ధరలు

ఏప్రిల్ 9:

బొంబాయి మార్కెట్	
బంగారం రు.	510—00
హైదరాబాదు మార్కెట్	
వెండి 1 కిలో రు.	1120—00
„ 10గ్రాములు రు.	11—50

బర్మా ఈశాన్యప్రాంతంలోకి చైనీస్ దళాల చొరబాటు

న్యూయార్క్, ఏప్రిల్ 9 : బర్మాఈశాన్య ప్రాంతంలోని చైనా సుమారు తొమ్మిదివేల మంది సైనికులను తరలించినట్లు బ్యాంకాక్ నుంచి సమాచారం చేరింది.

బర్మాలో ఉన్న కమ్యూనిస్టు తిరుగుబాటు దారులకు సహాయం అందజేయడానికి ఈదళాలు పంపబడినవని తెలుస్తున్నది. 1965 ప్రాంతాల నుంచి ఈ దళాలకు చైనా ఆయుధ సహాయం చేస్తున్నది.

చైనా దళాలు బర్మా భూభాగంలోకి బాగా చొచ్చుకు పోలేదని చైనా సరిహద్దుకు 80 కిలో మీటర్లలోపు దూరం వరకు పంపబడిన వని 'క్రిస్టియన్ మానిటర్' అనే పత్రిక వెల్లడించింది.

బర్మాలోని తిరుగుబాటుదారులకు ఒక పక్క సహాయం చేస్తూనే మరో పక్క బర్మా ప్రభుత్వంతో సంబంధాలు కొనసాగిస్తున్నది.

కర్నూలు పాఠశాల వార్షికోత్సవం

కర్నూలు, ఏప్రిల్ 9 : పురపాలక సంఘ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం డా. సి. మల్లి భార్జునరావు అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. సీతారామయ్య స్వాగతం పలికారు. వార్షిక నివేదిక సమర్పించారు.

శ్రీ ఎం.డి.నైబ్. రామమూర్తి, శ్రీ కె.ఎస్. పశుపతి ప్రసంగించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ జి. శేషెంద్రశర్మ జాతీయ పతాకావిష్కరణ గావించారు. శ్రీమతి ఇందిరాదేవి మిఠాయి పంపిణీ చేశారు. (స్వ. వి)

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

58 వ సర్గ

తతోర్థ గుణవిస్తారో
బహూ వాహం క్షణేనతు
క్షణ కాలములో నేను పదునైదుయోజనాల మేరకు మేను పెంచాను.

మత్సమా దాధికం చైవ
వ్యాదితంతు ముఖంతథా 30
అది సామాన్యురాలా? నాకన్నా మరైదు యోజనాల అధికంగా ముఖం చాచింది. అంటే యిరవై యోజనాలకు తనోరు పెంచింది.

తద్దృష్ట్వా వ్యాదితం త్వాస్యం
హ్రస్వం హ్యాకరవం పునః
తస్మాద్హనూమాన్దేవేషు
దృఢగాంగుష్ఠ సమ్మితః 31
ఇక యిలా పెరుగుతూ ఉండడం వల్ల ప్రయోజనం లేదనుకున్నాను. చప్పున బొటనవ్రేలంత పొట్టిగా అయిపోయాను.

అథవత్యాతు తద్వక్త్రం.
నిర్గతోహం తతఃక్షణాత్
సురస ముఖంలో ప్రవేశించి వెంటనే బయటకి వచ్చాను. నేనలాచేస్తాడని ఆమెకి తోచలేదు. ఇంకా అలాపెరుగుతూ ఉంటానే అనుకున్నది. దాని నోట ప్రవేశించి రావడం కూడా తెలియరానంత శీఘ్రకాలంలో చేశాను. దేవతల వరం సఫలం అయినట్టే.

అబ్రవీ త్సురసాదేవీ
స్వేనరూపేణ మాంపుః 32
అప్పుడా నాగమాత నిజరూపధారిణియై నన్నుమాని అన్నది.

(సశేషం)

వైద్య కళాశాలలగుర్తింపురద్దు: సానుభూతితో పరిశీలన — కేంద్రం హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : ఆంధ్రప్రదేశ్, కర్నాటక్, మహారాష్ట్ర రాష్ట్రాలలోని తొమ్మిది వైద్య కళాశాలల గుర్తింపును రద్దుచేయవలసింది అని భారత వైద్య మండలి చేసిన సిఫార్సును, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా సానుభూతితో పరిశీలించగలదని కేంద్ర ఆరోగ్య, కుటుంబనియంత్రణ శాఖల మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ నిన్న యిక్కడ హామీ యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ కె. రాజమల్లు, కర్నాటక, మహారాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రులు ఉస్మానియా, ఆంధ్ర, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, మిగిలిన రెండు రాష్ట్రాల విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల వైద్యమండలి అధ్యక్షునితో నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని సమీక్షించారు. వైద్య కళాశాల గుర్తింపు రద్దును గురించిన వైద్యమండలి సిఫార్సులు కేంద్రానికి ఇంకా అందలేదని డాక్టర్ కరన్‌సింగ్ తొలుత చెప్పారు. ఈ సిఫార్సులు అందిన తరువాత వాటిపై ఆయా రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాల వ్యాఖ్యలను తాము అభ్యర్థించగలమని ఆయన అన్నారు. అవి అందిన తర్వాత, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, యావద్విషయాన్ని జాగ్రత్తగా సానుభూతితో పరిశీలించగలమని ఆయన చెప్పారు.

లోపాలేమైనా ఉంటే వాటిని చక్కిద్దడానికి, ఆయా వైద్య కళాశాలల్లో అత్యున్నత ప్రమాణాలు కాపాడబడేలా చూడడానికి తాము తక్షణ చర్యలు గైకొంటామని, రాష్ట్రాల ప్రతినిధులు డాక్టర్ కరన్‌సింగ్‌కు హామీ యిచ్చారు.

గుర్తింపు రద్దు చేయాలని వైద్యమండలి సిఫార్సు చేసినట్లు చెప్పబడుతున్న కాకతీయ వైద్య కళాశాల (వరంగల్), రంగరాయ వైద్యకళాశాల (కాకినాడ), కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలోని మిగిలిన ఏడు కళాశాలలు ప్రైవేట్ నిర్వహణలో ఉన్నాయి.

ఆనంద్‌లో పోలీసు కాల్పులు

ఆనంద్ (గుజరాత్), ఏప్రిల్ 9: తమపై రాళ్ళు రువ్విన ఒక మూకను చెదరగొట్టడానికి పోలీసులు రెండు రవుండ్లు కాల్పులు జరుపగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. రాళ్ళదెబ్బలవల్ల ఏడుగురు పోలీసులు గాయపడ్డారు.

నిన్న రాత్రి పోలీసులకు, వీధిఅమ్మకం దారులకు మధ్య జరిగిన వాగ్వివాదం ఫలితంగా నిన్న యీ సంఘటన జరిగింది. మూకలు నిన్న ఒక బస్సును తగులబెట్టారు.

పోలీసుల దుర్దుడతకు నిరసనగా ఆనంద్‌లో నిన్న పూర్తిగా హర్తాల్ జరిగింది. హర్తాల్ జరపాలని జనసంఘ్ నవనిర్మాణ సమితి పిలుపు ఇచ్చాయి.

జయప్రకాశ్ నాయకత్వాన పాట్నాలో మౌనప్రదర్శన : అధికధరలకు నిరసనగా

పాట్నా, ఏప్రిల్ 9 : 72 సంవత్సరాల వయసు గల సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ నిన్నఇక్కడ ధరల పెరుగుదల, ప్రబలిపోయిన అవినీతి, పెరిగిపోతున్న నిరుద్యోగానికి నిరసనగా మౌనంగా జరిగినపూరేగింపునకునాయకత్వముహవహించారు.

నిన్న సాయంత్రం 4—15 గంటలకు కదంకువాన్‌లోని కాంగ్రెస్ మైదానంనుంచి కేంద్ర పాట్నాకు ఈ పూరేగింపు జరిగింది.

పూరేగింపులో సుమారు వెయ్యిమందిపాల్గొన్నారు. కాషాయరంగు గుడ్డ ముక్కలతో వారు నోళ్ళు కట్టేసుకున్నారు. "మా హృదయాలు విషాదంతో నిండిపోయాయి. కాని మా నాలుకలు కట్టివేయబడ్డాయి, అతి వేగంగా పెరిగిపోతున్న ధరలకు, ప్రబలిపోయిన అవినీతికి, పెరిగిపోతున్న నిరుద్యోగానికి కొరతకు పాలక పక్షమే కారణం" అని వ్రాసి ఉన్న అట్టలను వారు చేత బుచ్చుకున్నారు. చేతులకు వారు నల్ల రిబ్బనులు కట్టుకున్నారు.

"మా మౌనం మా దృఢసంకల్పానికి చిహ్నం, ప్రజల ప్రజాస్వామిక శక్తులు జాగ్రతమవుతూంటే పరిపాలనా యంత్రాంగం వణకిపోతున్నది, మామీద ఎలాంటి దాడి జరిగినా ప్రతీకారం కోసం చిటికెన వ్రేలు కూడా కదల్చము" అని కూడా అట్టలపై వ్రాసి ఉన్నది.

అట్టలు చేత పట్టినవారు తమ చేతులు వెనక్కు కట్టుకున్నారు.

శాంతియుతంగా, అహింసాత్మకంగా ఉంటామని, తాము ఏ పార్టీకి చెందమని, దైనందిన జీవితంలో అవినీతికి పాల్పడబోమన్న శపథంపై పూరేగింపులో పాల్గొన్నవారు సంతకాలు చేశారు. విద్వేషంగాని, దుష్టసంకల్పంగాని, లేకుండా పోరాటం కొనసాగిస్తామని కూడా వారు ప్రతిన బూనారు.

కొత్త సి. ఆర్. పి. సి. క్రింద బెయిలు: కృష్ణా జడ్జి తీర్పు

బందరు, ఏప్రిల్ 9 : ఈ ఏప్రిల్ ప్రారంభం నుండి అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ ప్రోసీజరు కోడుక్రింద పోలీసులు ఒక వేళ అరెస్ట్ చేస్తే వెంటనే బెయిలు యిచ్చే విషయములో నేడు కృష్ణా జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఎం. ఇల్లాహీఖాన్ తీర్పు చెప్పారు.

సూజిదిడ్డు హత్యా నేరం కేసులో ప్రముఖ డాక్టరు వర్మ ఆయన తండ్రి, ఆయన భార్య, ఇరువురు కాంపౌండర్లు, మరో ఇరువురుని పోలీసులు ఒకవేళ అరెస్ట్ చేస్తే (అరెస్ట్ కాలేదు) బెయిలు ఇప్పించేందుకు ఆదేశాలు ఇప్పించాలని పెట్టుకున్న దరఖాస్తుమీద న్యాయమూర్తి తీర్పు చెబుతూ ఒక్కొక్కరినుండి రెండు వేల రూపాయల బాండు, యిద్దరు వ్యక్తుల హామీలను తీసుకొని, విడుదల చేయాలని, ఇరువురు కాంపౌండర్లను సైకిలు షాపుకు చెందిన మరొక వ్యక్తిని నూజివీడు పట్టణంలో ప్రవేశించనీయరాదని మేజిస్ట్రేటుకు పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ పోలీసులు ముద్దాయిలను అరెస్ట్ చేసే పక్షములో, వారికి (ముద్దాయిలకు) ముందుగానే (అరెస్ట్ జరగకుండానే) బెయిలు యివ్వవచ్చును అని కొత్తగా అమలులోకి వచ్చిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ క్రింద, దేశములో యిదే మొదటి కేసు అని భావించబడుతోంది. ఈ కేసులో డాక్టరు వర్మ తండ్రిని అరెస్ట్ చేసి ఇంతకుముందే ఆరోగ్య కారణాలపై విడుదల చేశారు. ముద్దాయిల పక్షాన శ్రీ గాదిరెడ్డి బ్రహ్మయ్య నాయుడు, శ్రీ పి. లింగయ్యచౌదరి, శ్రీ కె. వి. రాఘవయ్య వాదించారు. (స్వ.వి.)

మాడూరి సమస్య

పోస్టుమాస్టర్ సమస్య

(10రూ॥లుబహుమతిపొందినలేఖ)

హనూరి పోస్టాఫీసు మారు అరమైలు దూరంలో ఉన్న పూరిలో ఉంది. అక్కడ పోస్టు డబ్బాలోని లేఖలని రెండు మూడు రోజులకొకసారి తీస్తారు.

పట్టి మల్లేశ్వరరావు, రాఘవయ్యకుమారుడు సూకలవారిపాలెం, మంగళగూరు పోస్టు, తిని తాలూకా॥ కృ. జి.

పోలీసు సేవకు కొరత

అయిదువేల జనాభాకు మా వూరిలో పోలీసు స్టేషను లేదు.

ఎన్. కె. సుని, వంజినారు,(514414) పుంగనూరు తాలూకా, చిత్తూరు.

అర్జునవిషాదం: శ్రీమతి గాంధి స్థితి

విశాఖపట్నం, ఏప్రిల్ 9 : మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి రామమూర్తి మాట్లాడుతూ యిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని మహా భారతంలోని అర్జునితోపోల్చారు

భారత యుద్ధారంభ సమయంలో అర్జునుడు ఏ స్థితిలోవున్నాడో శ్రీమతి గాంధి కూడా యిప్పుడదేస్థితిలో వున్నారని ఆయన అన్నారు తన జ్ఞాతులయిన కవురవులను వధించడం ఎలాగని అర్జునుడు కృష్ణునితో మొర పెట్టుకున్నాడని, యిప్పుడు ఆ కౌరవుల స్థానంలోవున్న బిర్లాలు, తాతాల నుంచి బాగా సహాయం పొందిన శ్రీమతి గాంధి వారినెలా వధించగలమా అన్న మీ మాంసలో పడ్డారని శ్రీ రామమూర్తి పేర్కొన్నారు

పొగాకుబోర్డు ఏర్పాటు: లోక్‌సభలో మద్ది సుదర్శనం ఒత్తిడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు రైతుల ప్రయోజనాల రక్షణకై పొగాకు మార్కెటింగ్, అభివృద్ధి బోర్డును ఏర్పాటుచేయడానికి శీఘ్ర చర్యలు తీసుకొనాలని నిన్న లోక్‌సభలో సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనం గట్టిగా వాదించారు.

వాణిజ్యశాఖ పద్దులపై జరిగిన చర్చలో శ్రీ సుదర్శనం మాట్లాడుతూ,పొగాకు బోర్డును ఏర్పాటుచేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించి రెండేళ్లు దాటిందనీ, కాని బోర్డు ఏర్పాటుకు ఇంతవరకు చర్యలు ఏమీ తీసుకొనలేదనీ అన్నారు.

అంతకుముందు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సహాయశాఖ సహాయమంత్రి శ్రీ షిండే జవాబిస్తూ పొగాకు అమ్మకంలో రైతులకు సహాయపడడానికి ప్రభుత్వం వాణిజ్య సంస్థద్వారా జోక్యం చేసుకోవాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, వర్జీనియా పొగాకుకు రైతులకు అందే తక్కువ ధరను గురించి ఫిర్యాదు చేస్తూ, ఈ విషయంలో కేంద్రం జోక్యాన్ని కోరుతూ పొగాకు ఉత్పత్తిదారుల సంఘం నుంచి విజ్ఞప్తి వచ్చిందనీ చెప్పారు.

మరో ప్రశ్నకు ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ మవుర్య జవాబిస్తూ అయిదవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లోమూడు గ్రామీణ పాడి శ్రమ కేంద్రాలను నెలకొల్పనున్నట్లు తెలిపారు.

ఆయన మరో ప్రశ్నకు జవాబిస్తూ, తమ నెలసరి చక్కెర కోటా పెంచాలని కోర

విశాఖపట్నం జిల్లా ఫారెస్టు డివిజనులో వేలం ప్రకటన

విశాఖపట్నం జిల్లా ఫారెస్టు డివిజనులోని పుల్లల కూపులు, పోల్ మరియు స్మాల్ టింబరు కూపులు మరియు ఇతర అడవి ఫలసాయములను జమచేసుకొనుటకు తేది, 11—4—1974 తేది వుదయం 11 గంటలకు విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయము విశాఖపట్నంలో, శ్రీవిశాఖపట్నంజిల్లా ఫారెస్టు ఆఫీసరువారిచేతగాని, వారి అనుమతి పొందిన మరియేయితర ఆఫీసరువారి చేతగాని బహిరంగముగా వేలం వేయబడును.

పదరు వేలము యొక్క వివరములకు శ్రీ విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయమునందుగాని తదనుబంధమైన రేంజి కార్యాలయములందు గాని పోస్టుద్వారా లేక స్వయముగాగాని సంప్రదించవచ్చును.

(సం) సి. వేణుగోపాల్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
విశాఖపట్నం

నోటీసు

ది ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్ లిమిటెడ్‌కు సంబంధించి శ్రీమతి తారారమేష్‌చంద్ర ముంద్రా పేర్న గల ఒక్కొక్కటి రు. 100 ల విలువగల నాలుగు షేర్సర్టిఫికేట్లు (డిస్టింక్టివ్ నెం. 418054 నుండి 418057 గల) నెం. 23192 రు షేర్ సర్టిఫికేట్ పోయినది / కనిపించుటలేదని యిందు మూలముగా నోటీసు యివ్వడమైనది. డూప్లికేటు షేరు సర్టిఫికేటును యివ్వవలసిందిగా కంపెనీని అభ్యర్థించడమైనది. డూప్లికేటు షేరు సర్టిఫికేటు జారీ చేయుటలో ఎవరికైనా ఆక్షేపణలున్నచో వ్రాత పూర్వకంగా కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు, రాజమండ్రి, తూర్పు గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు పక్షంరోజులలోగా తెలియపర్చవచ్చును.

(సం.) శ్రీమతి తారారమేష్‌చంద్రముంద్రా

శ్రీ పాండురంగ అన్నదాన సమాజమందు (నెల్లూరులో) శ్రీ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు "తిమ్మరుషిత" అను పుస్తకమును ఆవిష్కరించిన సందర్భమున యెడమ నుండి కుడికి :— శ్రీ రెలాల లక్ష్మీనర్సారెడ్డి గారు (మాజీ పార్లమెంటు సభ్యుడు), డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ నాతా వెంకటేశ్వరయ్యగారు (కృతిపతి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టిట్ టెండరు నోటీసు నెం. 10/ /73 74 తేది 19—3—74

సీలువేసిన టెండర్లు లంసమ్ కాంట్రాక్టు పద్ధతిని రిజిస్టరు కాబడిన సివిల్ కాంట్రాక్టర్ల వద్దనుండి యీ దిగువ కనవరచబడిన పనులకుగాను క్రింద కనబరచిన రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి రహదార్లు మరియు భవనములు సూపరింటెండింగ్ ఇంజనీరు, కడపవారిచే కడపలో యున్నవారి ఆఫీసులో 7—5—74 తేది సాయంత్రము 3—00 గంటల వరకు తీసుకొనబడును.

టెండర్లు అదే రోజు సాయంత్రము 3 గంటల 30 నిముషములకు రహదార్లు భవనముల సూపరింటెండింగ ఇంజనీరువారుగాని, వారిచే నియమితులైన వారిచేకాని తెరువబడును.

ధరావత్తు లేకగాని, ఆలస్యముగా గాని వచ్చిన టెండరు లోనికి రానివి అగును. ధరావత్తు పైకము, సబ్—ట్రెజరీద్వారా స్టేట్ బ్యాంకిలో 'రెవిన్యూ డిపాజిట్సు' ఖాతాక్రింద అందుకు సంబంధించిన రహదార్లు, భవనములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు వచ్చునట్లు కట్టి చలానాను టెండరుకు జతపరచవలయును. ధరావత్తు నోట్లు, చెక్కుల రూపములోగాని డిపాజిట్లు రూపములోగాని తక్కువ మొత్తము డిపాజిట్లుగాని, టెండరుతో జతపరచిన లోపు వేయబడును.

టెండర్లు వారి రేట్లు అంకెలలోను, అక్షరములలోను వ్రాయవలెను. ప్రతి అంశము మొత్తము కనవరచవలెను.

ఆదాయపు పన్ను సర్టిఫికేట్లు టెండరునకు జతపరచవలెను. టెండరు ఫారములకొరకు దరఖాస్తులు 27—4—74 తేదీ వరకు తీసుకొనబడును. అట్టి దరఖాస్తులకు టెండరు ఫారములు రహదార్లు భవనముల సూపరింటెండింగ్ ఇంజనీరు, కడప వారి ఆఫీసులో 30—4—74 తేదీనుండి 4—5—74వ తేదీవరకు పనిచేయు కాలములో దరకాస్తుదారులు స్వయముగా వచ్చి పొందవచ్చును. పైన కనబరచిన ఫారం అరీదు మొత్తము 'యు' రెమిటెన్సు డిమాండు (అరీ అండ్ బి) రెమిటెన్సు III—అదర్ రెమిటెన్సు పద్దుక్రింద రోడ్డు భవనములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమకట్టి చలానా టెండరు ఫారముల దరకాస్తుకు తప్పక జతపరిచి వలెను. లేనియెడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఈ మొత్తము ఏ సందర్భములోనైనను వాపసు ఇవ్వబడదు. ఏ కారణముచేతనూ ఒక టెండరుగానీ లేక అన్నీ టెండర్లుగానీ తిరస్కరించుటకు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు పూర్తి హక్కు కలిగియుండును టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టుద్వారా పంపబడవు

వరుస నెంబరు	పని పేరు	దరావతు సొమ్ము				
1	2	3	4	5	6	7
1.	బనగానపల్లి — పాణ్యము రోడ్డు కి.మీ. 0/0 నుండి 11 0 వరకు తారు పని చేయుటకు.	రు. 4,600	నంద్యాల	రు. 20.60	6 నెలలు	I, II మరియు III వ తరగతి
2.	బనగానపల్లి — పాణ్యము రోడ్డు కి. మీ. 15/0 నుండి 24/8 వరకు తారుపని చేయుట.	4,300	నంద్యాల	20.60	డిటో	డిటో
3.	కదిరి — హిందూపూరు రోడ్డు కి. మీ. 50/0 నుండి 59·0 వరకు తారుపని చేయుట.	3,600	అనంతపురం	20.60	డిటో	డిటో
4.	మైదుకూరు — కంభం రోడ్డు కి.మీ.0/0 నుండి 13/0 వరకు తారుపని చేయుటకు (రెండవపిలుపు)	6,500	కడప	20.60	డిటో	డిటో
5.	మైదుకూరు — కంభం రోడ్డు కి.మీ. 45/7 నుండి 51 4 వరకు తారుపని చేయుట.	3,500	కడప	20.60	డిటో	డిటో
6.	రాజంపేట—కదిరి రోడు కి.మీ. 84 8 నుండి 86/8 వరకు తారుపని చేయుట.	3,100	కడప	20.60	డిటో	డిటో
7	ముద్దనూరు — కదిరి రోడ్డు కి.మీ. 83 10 నుండి 86 2 మరియు కి.మీ. 93/6 నుండి 98/2 వరకు తారుపని చేయుట.	3,200	అనంతపురం	20.60	డిటో	డిటో
8	వ్యాల— తిమ్మనాయుని పల్లి రోడ్డు కి.మీ. 27 0 నుండి 37 0 వరకు తారు పని చేయుట.	4,600	నంద్యాల	20.60	డిటో	డిటో

(సం) టి. శ్రీనివాస మొదలి,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు మరియు భవనముల శాఖ,
కడప సర్కిలు, కడప.

గ్రా. సూపర్‌టెండ్
నెం. 18

తమిళనాడులో వేరు సెనగపై లెవీ విధింపు: ఢిల్లీ తిరస్కృతి

మద్రాసు, ఏప్రిల్ 9: తమిళనాడులో వేరుశనగ ఉత్పత్తి, రవాణాలను అదుపు చేయటానికై లెవీ విధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని శాసన సభలో రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ పి. నారాయణస్వామి నేడు తెలియజేశారు.

రాష్ట్రంలో 6.2 లక్షల టన్నులకుపైగా వేరుశనగ అవుతున్నదనీ, కాగా రాష్ట్రంలో 2.5 లక్షల టన్నులు వినియోగపడుతున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లెవీ విధించి టన్నుకు 300 రూపాయల ధరను నిర్ణయించాలని భావించిందని మంత్రి తెలిపారు.

దేశమంతటా వేరుశనగ లోటు వున్నది కాబట్టి రాష్ట్రంలో లెవీ విధిస్తే దానివలన యితర రాష్ట్రాలలో పరిస్థితి క్షీణిస్తుందన్న కారణం చెప్పి ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించినట్లు మంత్రి చెప్పారు

నూలుపై కంట్రోలు: తమిళనాడు అసెంబ్లీలో బిల్లు

మద్రాసు, ఏప్రిల్ 9: నూలు ఉత్పత్తి, పంపిణీ, విక్రయాలను అదుపు చేయడానికి కొన్ని రకాల వస్త్రాల ఉత్పత్తిని పూర్తిగా చేసే రంగానికి కేటాయించడానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాన్ని సంక్రమింపజేసే బిల్లును నేడు తమిళనాడుశాసన సభలో ప్రవేశపెట్టారు.

కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రతించకుండా ఈ బిల్లును తేవడం పట్ల ఎ. డి. ఎం. కె. సభ్యుడు డాక్టర్ హెచ్. వి. హండే అభ్యంతరం తెలిపారు. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర చట్టానికి వ్యతిరేకమని అయన వాదించారు.

న్యాయశాఖ మంత్రి శ్రీ ఎన్. మాధవన్ సమాధానమిస్తూ ఈ వ్యవహారం ఉమ్మడి వ్యవహారం మయినందువల్ల కేంద్రం నుంచి ముందు అనుమతి పొందవలసిన అవసరం లేదని అన్నారు. రాష్ట్రంలోని పేద్ద లక్షల చేనేత కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడానికి బిల్లు ఉద్దేశించబడిందని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో సహకరించగలదని ఆశ్చర్యపడుతున్నట్లు అయన అన్నారు. ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వంతో తలపడాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ సభ్యులొకరు చేసిన ఆరోపణను శ్రీ మాధవన్ ఖండించారు.

ఆరబ్ దేశాలచే అమెరికాకు విశేషంగా చమురు సరఫరా

వాషింగ్టన్, ఏప్రిల్ 9: అమెరికాకు చమురు సరఫరాను నిలిపి వేయాలన్న నిర్ణయం అమలు జరిగిన కాలంలోనే పెక్కు ఆరబ్ దేశాలనుంచి రహస్యంగా చమురు సరఫరా అయిందని అమెరికా వాణిజ్య శాఖ నిన్న ఒక ప్రకటనలో తెలియజేసింది.

నిషేధాజ్ఞలు గత యేడాది ఫిబ్రవరినుంచి ఈ యేడాది ఫిబ్రవరి వరకు అమలులో వున్నవి.

అసలు విషయమేమంటే నిషేధాన్ని పాటిస్తున్నట్లు ప్రకటించిన ఆరబ్ దేశాలే అమెరికాకు చమురు సరఫరా చేయడం. లక్షల కొలదీ బ్యారల్స్ చమురు రహస్యంగా సరఫరా అయింది.

సౌదీ అరేబియా 258 లక్షల బ్యారల్సు, లిబియా 60 లక్షల బ్యారల్సు, టునీసియా పది లక్షలు, అల్జీరియా 37 లక్షలు, కువైట్ 31 లక్షలు, క్వటార్ 962 వేలు, ఇరాక్ 515 వేల బ్యారల్సు చమురును రహస్యంగా సరఫరా చేశాయి.

50 వేల రూపాయల విదేశీమద్యం పట్టివేత

కాకినాడ, ఏప్రిల్ 9: ఇచ్చటకు 30 కిలో మీటర్లు దూరంలో గల రామవరం గ్రామంలో దాడులు జరిపి 50 వేల రూపాయల విలువగల విదేశీ ద్రవ్యాన్ని కాకినాడ ఎక్సయిజు సూపరింటెండెంట్ శ్రీ ఎం. నారాయణ ఆదివారం నాడు పట్టుకున్నారు.

ఈ సందర్భంలో అయిగురిని అరెస్టు చేశారు.

ఇబ్రహీపట్నంలో డాక్టర్ జకీర్‌హుస్సేన్ కాలేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి — ఆ భవనం నమూనాను పరిశీలిస్తున్న దృశ్యం

ధరల సూచినిబట్టి పింఛన్‌లు జీతాలు: జనసంఘం విజ్ఞప్తి

ఉజ్జయిని, ఏప్రిల్ 9: వేతనాలు, పించనులు, ప్రావిడెంట్ ఫండ్ లేదా డివిడెండ్‌ల రూపంలో ప్రభుత్వం చేసే చెల్లింపులకు, ధరల సూచిలోని ప్రతి పాయింట్‌కు సంబంధం ఉండాలని జనసంఘం కార్యవర్గం కోరింది.

ఇలా సంబంధం ఏర్పరచడం వల్ల వర్తమాన వినియోగంపై ఇచ్చ అణచివేయబడడమేగాక, ద్రవ్యోల్బణానికి దారి తీయగల ప్రభుత్వ విధానాలకు అవరోధంగా కూడా అది ఉపయోగపడగలదని ఆర్థిక పరిస్థితిపై ముసాయిదా తీర్మానంలో కార్యవర్గము పేర్కొన్నది. రేపటి నుంచి యిక్కడ సమావేశమవుతున్న పార్టీ సాధారణ మండలి ముందు ఈ తీర్మానం ఉంచబడుతుంది.

"అత్యంత తీవ్రంగా ఉన్న ఆర్థిక పరిస్థితి"ని దేశం ఎదుర్కొనగలగడానికి కార్యవర్గము సూచించిన అష్టసూత్ర కార్యక్రమంలో యీ కోర్కె ఒక భాగం.

అయిదవ పంచవర్ష ప్రణాళిక తిరిగి తయారీ, కొత్త పారిశ్రామిక విధానం తయారీ, మొత్తము పన్ను వ్యవస్థ క్షీణన, ద్రవ్య సరఫరాను అయిదు శాతంకు మించి పెంచే అధికారం పార్లమెంటుకు అధిగమించ ఈ కార్యక్రమంలోని మిగతా కోర్కెలలో ఉన్నాయి.

చౌకగా ప్రభుత్వం రవాణా సదుపాయాలు కలుగజేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, వేతనాల్లో గరిష్ట కనిష్ఠ వేతనాల మధ్య దామాషాను 2:20కు దించాలని, ఉక్కు, విద్యుచ్ఛక్తి, ఎరువులు, పెట్రోలు ఉత్పత్తికి సమగ్ర 15 సంవత్సరాల కార్యక్రమాన్ని తయారు చేయాలని ఈ తీర్మానం కోరింది.

విశాఖ స్పెషలాఫీసర్ అవినీతి నిరోధక శాఖచే అరెస్టు

విశాఖపట్నం, ఏప్రిల్ 9: విశాఖపట్నం మునిసిపాలిటీ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీ చెన్నారెడ్డిని 6 న అవినీతి నిరోధకశాఖ అధికారులు పంపన్ని అరెస్టుచేసి ఆ తర్వాత విడుదల చేశారు ఆయన 50 రూపాయల లంచం పుచ్చుకుంటుండగా అవినీతి నిరోధ శాఖవారు ఆయన్ని పట్టుకున్నారు

శ్రీ చెన్నారెడ్డి నివాసం నుంచి అవినీతి నిరోధకశాఖ అధికారులు 12 వందల రూపాయల నగదు, 3 వందల గ్రాముల బరువుగల బంగారు,ఆభరణాలు, వెరాసోనలకు చక్కరించగల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

స్వ. వి.

విశాఖలో పెద్ద వూరేగింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 9: "ఇందిరా హటావో" "ఇందిర మోసగాడి" అన్న నినాదాలతో నిన్న సి. ఐ. టి. యు. ఆధ్వర్యంలో విశాఖపట్టణ వీధులగుండా పెద్ద వూరేగింపు జరిగింది. ఫర్లాంగు పొడవుగల యీ పెద్ద వూరేగింపులో అనేక కార్మిక సంఘాలకు చెందిన స్త్రీలు పురుషులు పాల్గొన్నారు.

వూరేగింపు అనంతరం బోటానికల్ పెరేడ్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో 5 వేల మంది ప్రేక్షకులు పాల్గొన్నారు మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ బ్యారి దాను, శ్రీ రణదివే, శ్రీ రామమూర్తి సభలో ప్రసంగించారు. మార్క్సిస్టు పార్టీ నాయకుడు కాంగ్రెసు పాలనపు విధానాలను నిశితంగా విమర్శిస్తూ ప్రసంగించారు.

శ్రీ జ్యోతిబసు తమ ప్రసంగంలో ఆంధ్ర, తెలంగాణా ఉద్యమాన్ని ప్రస్తావించి నిరుద్యోగ కారణంగానే యీ రెండు ప్రాంతాల మధ్య వైషమ్యాలు ఏర్పడినట్లు అన్నారు. (స్వ.వి)

చౌడిబజార్ హరిజన సేవక మండలి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 9: చౌడిబజార్ హరిజన సేవక మండలి సర్వసభ్య సమావేశం శ్రీ ఎన్. కృష్ణప్ప అధ్యక్షతన ఏప్రిల్ 7న జరిగింది. 1974—75 సంవత్సరానికి శ్రీ డి. జనార్దనుడు అధ్యక్షులుగా, శ్రీ కె. బాలయ్య, శ్రీ పి. చిన్నయ్యలు ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎస్. మన్మథం, సహాయ కార్యదర్శులుగా శ్రీ ని. బి. యూదయ్య, శ్రీ బి. ఎస్.నాయ్యాలు, వ్యవస్థ కార్యదర్శులుగా శ్రీ ఎన్. నాగయ్య, శ్రీ బి. వెంకటస్వామి గారు, కోశాధికారిగా శ్రీ గోపి కృష్ణయ్యలు ఎన్నికయ్యారు. 16 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు

వెనుకటి రాష్ట్రాల ఉద్యోగుల సీనియారిటీ: సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: రాష్ట్రాల పునర్విభజనకు ముందు వివిధ రాష్ట్రాలలో పనిచేసిన ఉద్యోగులకు ఫలానా రీతిలో సర్వీసు సమానత, ప్రమోషన్‌లు, సీనియారిటీ వుండాలని యిప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు యిచ్చే అధికారం హైకోర్టులకు లేదని సుప్రీంకోర్టు నిన్న తీర్పు యిచ్చింది.

కొత్త రాష్ట్రాలలో సర్వీసుల విషయంలో రాష్ట్ర పునర్విభజన చట్టంలోని 115,117 అధికరణల క్రింద కేంద్రం చేసిన నిర్ణయాలకు తిరుగు లేదని కూడా సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది.

ఇదివరకటి హైదరాబాద్ రాష్ట్రంలోని వ్యవసాయ ఉద్యోగుల ఉద్యోగాల సమానత సీనియారిటీ, వేతనాలను నిర్ణయించవలసిందిగా 1971 డిశంబరు 9 వ తేదీన బొంబాయి హైకోర్టు యిచ్చిన తీర్పుపై దాఖలు చేయబడిన అప్పీలుపై సుప్రీంకోర్టు నేడు తీర్పు యిచ్చింది.

శ్రీ వసంతరావ్ నాయక్ రావు నబార్డ్ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలును సుప్రీంకోర్టు అనుమతిస్తూ, హైకోర్టు తిరిగి లంకేనుపై వివారణ జరిపి తీర్పులు యివ్వాలని ఆదేశించింది.

—:o:—

పూనా సమీపాన దొమ్మా

పూనా, ఏప్రిల్ 9: నిన్న రాత్రి 9 గంటలకు ఇక్కడకు వాయువ్యంగా 30 కిలోమీటర్లు దూరానగల తాల్‌గావ్—దభాడే వద్ద దొమ్మికి తలపడిన గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారని ఇక్కడి జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు వార్త అందింది.

జనసంఘం, కాంగ్రెసుపార్టీ అనుయాయుల మధ్య ఈ ఘర్షణలు జరిగాయి అని తెలియవచ్చింది. నిన్న రాత్రి 11 గంటలవరకు పరిస్థితి అదుపులోకి రాలేదు. పూనా, లోనవాలా, సమీపంలోని రేహోరోడ్ మంచి అదనపు పోలీసు బలగాలను పిలవడం జరిగిందని తాల్‌గావ్—దభాడే పోలీసు స్టేషన్ అధికారులు పెరిపాన్‌లో తెలిపారు.

ఎనిమిదిమంది ఈ ఘర్షణ సందర్భంగా గాయపడ్డారు.

—:o:—

వియత్నాం, ఏప్రిల్ 9: లావోస్‌లో ఈ వారాంతంలో పాథెట్‌లావో ప్రతినిధులతో సహా కూడిన మిశ్రమ మంత్రివర్గం కొత్తగా ఏర్పడగలదని అభిజ్ఞవర్గాలు చెబుతున్నవి.

సక్రమధరకుధాన్యాలు: రైతుల తోడ్పాటుకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: ఆహార ధాన్యాల సమంజసమైన రేట్లకు విపణిచేరేలా చూసేందుకు సహకరించవలసిందని రైతులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న విజ్ఞప్తిచేశారు.

ఇక్కడ జరుగు తున్న జాతీయ రైతు సహోసభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, ఆహారధాన్యాల కొరతలేదని, కాని పంపిణీ సక్రమంగా జరిగితేనే ప్రజలయిబ్బందులను తొలగించడం సాధ్యమవుతుందని ఆమె అన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన సేకరణ ధరలు రైతులకు హాని కలిగించనట్టివి, కాని కొందరు రైతులు యింకా తక్కువ ధరలకు వర్తకులకు, యితరులకు విక్రయించడానికియిష్టపడుతున్నారని అలా జరగరాదని ఆమె చెప్పారు.

అభివృద్ధి ప్రణాళికల్లో వ్యవసాయానికి సముచిత స్థానం లభించలేదన్న విమర్శను ఖండిస్తూ, వ్యవసాయంతోబాటు యితర రంగాలు కూడా అభివృద్ధి చెందాలని, లేకపోతే అభివృద్ధి అస్వవ్యస్తంగా వుంటుందని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, యు. డి. సి. అరెస్టు

(1 పేజీ తరువాయి)

రహస్యంగా ఒక వర్తమానం పంపుతూ తమకు కొంత లంచం యిస్తే యీ మదింపును తగ్గించగలమని కబురు చేశారు. శ్రీ సోమేశ్వరరావు యీ సూచనకు అంగీకరించినట్లుగా తెలియ జేశాక మదింపును తగ్గిస్తున్నట్లు రెవెన్యూ యిన్‌స్పెక్టర్లు వేరొక ఉత్తర్వు జారీ చేశారు.

రెవెన్యూ యిన్‌స్పెక్టర్లు లంచం యివ్వవలసిందిగా బలతంతచేశారని తెలియగానే అవినీతి నిరోధకశాఖవారు వలపన్ని యిద్దరు రెవెన్యూ యిన్‌స్పెక్టర్లను లంచం తీసుకొంటుండగా పట్టుకున్నారు.

మరో సందర్భంలో అవినీతి నిరోధక శాఖవారు కొత్తగూడెంలోని గనుల సంస్థలో పనిచేసే యు. డి. సి. సయ్యద్‌లాల్‌ను లంచం తీసుకొంటుండగా పట్టుకున్నారు. ఆ తరువాత బామీనుపై విడుదల చేశారు.

సయ్యద్‌లాల్ తన లోటి ఉద్యోగులకు సరెండర్ సెలవును మంజూరు చేయుటం మొదలైన వాటికి 100 రూపాయలు, 25 రూపాయలు లంచం తీసుకొంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్నారు.

మద్రాసు, ఏప్రిల్ 9: కీ. శే. ద్రవిడ కజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ జ్ఞాపకార్థం ఒక రూపాయ బిళ్లను ప్రచురించాలని తమిళనాడు ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

కార్మికమంత్రితో ఫెర్నాండెజ్ చర్చలు వైఫల్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డితో తాము జరిపిన చర్చలవల్ల ఎలాంటి ఫలితమూ కలగలేదని, అందుచేత సమ్మె చేయాలన్న అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాన్య నిర్ణయం అమలులోఉన్నదని సమాన్య అధ్యక్షుడు శ్రీ జార్జిఫెర్నాండెజు నిన్న చెప్పారు

ఢిల్లీ రైల్వే స్టేషన్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీలోగా పరిష్కారం కుదరకపోతే సార్వత్రిక సమ్మె జరిపే లేదీని నిర్ణయించడానికి రైల్వే ఉద్యోగుల పోరాట సమన్వయ సంఘం 15సమావేశం అవుతుందనిచెప్పారు.

రఘునాథరెడ్డితో చర్చలు కొనసాగింపు

రైల్వే సిబ్బంది తలపెట్టిన సమ్మెను నివారించేందుకు కార్మిక సంఘాల ప్రతినిధులలో శ్రీ రఘునాథరెడ్డి చర్చలు కొనసాగిస్తున్నారు.

రైల్వే సిబ్బంది సమాన్య ప్రతినిధులు శ్రీ జార్జిఫెర్నాండెజు, శ్రీ చౌబీసా, రైల్వే సిబ్బంది హిండ్‌మజ్దూర్ సభ ప్రతినిధులు శ్రీ కుంటర్కి, శ్రీ మహేష్‌దేశాయ్‌తోను ఐ. ఎన్. టి. సి. ప్రతినిధులు శ్రీ జె. వి. దీక్షిత్, సి. ఎం. స్టీఫన్‌తోను ఆయన విడివిడిగా చర్చలు జరిపారు. మిగిలిన కార్మిక సంఘాల ప్రతినిధులలో శ్రీ రెడ్డి నేడు చర్చలు జరిపి, కార్మిక సంఘాల సమిష్టి సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు.

మెషినరీ అమ్మకము

మూసివేత సిద్ధముగానున్న స్టాకునుండి ప్రెసెషన్ లేతులు, షేపర్లు, డ్రిల్లింగు, మిల్లింగ్, బోరింగు, మిషనులు, మరియు గేర్ హోబర్లు, సిలిండ్రికల్ — సెంటర్‌లెస్ గ్రైండర్లు, వెల్డింగు ట్రాన్సుఫార్మర్లు, ఫుడ్—పర్కింగ్, షిటుమెటల్,కంప్లీటుమిషనరీ అభించును.సులభమైన వాయిదాలపద్ధతిన ఏర్పాటుచేయబడును.

Hindustan Machine Craft,286 Linghi Chetty Street, Madras-1 Coimbatore & Bangalore.

గిద్దలూరు గ్రామ పంచాయతి

ఒంగోలు

టెండరు నోటీసు

Roc No. 2/A1/74 dt. 4-4-1974

19—4—1974 వ తేదీన సాయంత్రము 3.30 గం. ల వరకు గిద్దలూరు గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే గాని, వారి అనుమతి పొందినవారిచే గాని, ఈ దిగువ కనుబరిచిన వస్తువులు నష్టపోయేటకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4.00 గంటలకు హాజరైన టెండరర్లసమక్షములో టెండర్లు తెరువబడును.

(1) 1974—75 వ సం. నకు కావలసిన స్టేషనరీ సప్లై చేయుట.
ధరావత్తు : రు. 200—00

(2) 1974—75 వ సం. నకు కావలసిన పబ్లిక్ హెల్త్ సామానులు.
ధరావత్తు : రు. 450—00

(3) రేడియో పార్కు చేదుడు బాబికి ఉన్న నీళ్ల ఇనుప టాంకిని రిపేరు చేయుట.
ధరావత్తు : రు. 75—00.

షరా:— మిగతా విషయములు ఆఫీసు పని చేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

(సం.) వై. వీరారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

సెంట్రల్ మెకానికల్ యూనిట్, హైదరాబాద్.

నోటిఫికేషన్

తేది 17-3-74 మరియు 18-3-74

విషయము: ఎస్ఎస్ డైమండ్ బిట్సుమరియు ఉపకరణములు అరీదు చేయుటకు గాను నెం 1—73—74గల టెండరు నోటీసు.

1. జాయ్ 7 డైమండ్ కోర్ డ్రిల్లింగ్‌మెషినుతో ఉపయోగించుటకై ఎస్ఎస్ ఉపకరణములు, మరియు డైమండ్ బిట్సు వగైరా అరీదు చేయుటకు సంబంధించిన సీలువేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,పి.డబ్ల్యు.డి. సెంట్రల్ మెకానికల్ యూనిట్, కైరతాబాద్, హైదరాబాద్ వారిచే తేది— 22—4—1974 సా: 3 గంటలకు మించకుండా అంగీకరింపబడును. ఈ టెండర్లు అదే దినమువాడు సా: 4 గంటలకు యెదురైనా హాజరైయున్నయెడల, అట్టి టెండర్లు యెదుట, యీ విషయములో తోడ తెలుపబడిన వేలు, మరియు తేదీ[illegible] తెరువ బడును.

2. టెండర్లు పెట్టదలచిన టెండర్లకు టెండరుషెడ్యూళ్లు తేది20—4—74 నాడు వరకు పనిదినములప్పుడు ఆఫీసులో—తోడ తెలుపబడినట్లుతేది 2—4—1974 వరకు నాక, ఉదయము 11 గంటలమంది సాయంత్రము 4 గంటల వరకు, తోడ ప్రకటించబడినట్లుగాక, విక్రయింప బడును.

ఈ టెండరునకు సంబంధించిన యితర షరతులు మరియు నిబంధనలు మార్చుతేదీక తేది 17—3—1974 మరియు 18—3—1974 తేదీలుగల తోడ నోటిఫికేషన్ ప్రకారము వుండగలవు.

(ఎం.ఏ. మజీద్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి.
సెంట్రల్ మెకానికల్ యూనిట్,
హైదరాబాద్ (పి.పి.)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

ఆపరేషన్ సర్కిల్, నిజామాబాద్

టెండరు నోటీసు నెం. 2/74

ఈ క్రింద తెలిపిన పనులకు వేర్వేరుగా ప్రతి అయిటమునకు బ్రాకెట్‌లో సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునికి 6—5—1974 మధ్యాహ్నం 12 గంటల లోపు అందునట్లు కోరబడుచున్నవి. టెండర్లు తేది 6—5—1974 మధ్యాహ్నం 3 గంటలకు హాజరయిన టెండరర్లు లేక వారి ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

వ.నెం.	స్పెసిఫికేషన్ నెం.	పని వివరములు	కాంట్రాక్టు సుమారు విలువ	ధరావతు
1	2	3	4	5
1.	NZB.17/74	1974—75 సంవత్సరమునకు నిజామాబాదు సెంట్రల్ స్టోర్సుకు సంబంధించి బోర్డు సామగ్రి రవాణాకు వార్షిక కాంట్రాక్టు. ఈ కాంట్రాక్టులో:— (ఎ) నిజామాబాదు రైల్వేస్టేషనునుండి మరియు స్థానిక ట్రాన్సుపోర్టు గోడవున్‌ల నుండి, నిజామాబాదు సెంట్రల్ స్టోర్సుకు వివిధ సామగ్రి రవాణా చేయుట. (బి) లారీలలో వచ్చిన సామగ్రిని నిజామాబాదు సెంట్రల్ స్టోర్సు వద్ద అన్‌లోడ్ చేసి, సామగ్రిని లాట్లు కట్టుట.	రు. 50000	రు. 1250

కొటేషనులు దాఖలు చేయుకు అవసరమైన టెండరు స్పెసిఫికేషనులను ఈ క్రింది సంతకపుదారునుండి 10—4—1974 నుండి 4—5—1974 వరకు పొందవచ్చును. ఇందు నిమిత్తము స్పెసిఫికేషన్ ఒక్కింటికి రూ. 5—15 (సేల్స్‌టాక్స్‌లో చేర్చి) లను నగదుగా చెల్లించవలెను. లేదా చీఫ్ అకౌంటెంట్, ఎక్స్‌పెండిచర్, ఆపరేషన్ సర్కిల్, ఎ.పి. ఎస్. ఇ. బోర్డు, నిజామాబాద్‌వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, నిజామాబాదు బ్రాంచి మీద డ్రా చేసిన క్రాస్

గోదావరిలోయలో పరిశ్రమల అభివృద్ధి: ప్రధానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9 : ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాన్య అధ్యక్షులు శ్రీ సి. వి. సీతారామస్వామి కాబోయే అధ్యక్షులు శ్రీ రత్నపాల్ డిప్లా ప్రధానమంత్రికి విజ్ఞప్తి రాజభవన్‌లో ఒక విజ్ఞప్తిని సమర్పిస్తూ, నిజామాబాద్‌నుంచి పోలవరంవరకు గోదావరి లోయలో పరిశ్రమల అభివృద్ధికి ఒక పథకాన్ని చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. గోదావరికి అక్కడ అనేకచోట్ల విశాఖపట్నం వరకు నుంచినీటిని తీసుకెళ్లవచ్చునని, ఇటు తెలంగాణా ప్రాంతానికి గోదావరిజలాలు తోడ్పడుతుందని వారు వివరించారు.

పారిశ్రామికాభివృద్ధికి ఉక్కు కర్మాగారం నిర్మాణం త్వరగా సాగడానికి ఇప్పుడు కేటాయించిన డబ్బు సాలదని, హెచ్చుగా డబ్బు కేటాయించాలని వారు కోరారు. శ్రీశైలంప్రాజెక్టు నుంచి హెచ్చు ద్రవ్యాన్ని యివ్వాలని కోరారు. విద్యుత్‌ను ఉత్పత్తిచేసే ఒక పెద్ద కర్మాగారాన్ని అణుశక్తి విద్యుత్ కర్మాగారాన్ని ఆంధ్రలో ఏర్పరచాలని వారు కోరారు.

హైదరాబాద్ వంటి పెద్ద నగరం కనుక భూగర్భ మార్గాన్ని నిర్మించే పట్టణాన్ని విద్యుత్‌ను ఉత్పత్తిచేసే ఒక పెద్ద కర్మాగారాన్ని అణుశక్తి విద్యుత్ కర్మాగారాన్ని ఆంధ్రలో ఏర్పరచాలని వారు కోరారు.

సమాన్య ప్రతినిధులు చెప్పినవి వినినమీదట ప్రధానమంత్రి వ్యాగనులు సన్నయికి సంబంధించినంత వంటుకు కొరత లేదనీ, వ్యాగనులని తరలించటం అనేదే సమస్యగా ఉందనీఅన్నారు. బొగ్గు సన్నయి మెరుగు అవుతున్నదన్నారు. దేశం విద్యుచ్ఛక్తి పరిస్థితి కూడా మెరుగు పడుతున్నది.

అణువిద్యుచ్ఛక్తివిషయంలో మనదేశంలోనూ ఇతర దేశాలలో కూడా కొరత పునరావృతం జరుగుతున్నదని ప్రధాని చెప్పారు.

విజ్ఞప్తి పత్రాన్ని సాకల్యంగా పరిశీలించబడేట్టు చూడగలమని శ్రీమతి ఇందిరాగాంధి సమాన్య ప్రతినిధులకి హామీ ఇచ్చారు.

దక్షిణ ఢిల్లీలో కార్మికుల ప్రదర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: దక్షిణ ఢిల్లీలోని ఒఖ్లా పారిశ్రామిక ప్రాంతంలోని ఒక చోట మొన్న ఉదయం 3000 మంది ఫ్యాక్టరీకార్మికుల ఉద్రేకంతో రాళ్లు రువ్వి, విధ్వంసకాండకు తెగడంతో 50 మంది గాయపడ్డారు. అందులో కొందరు పోలీసులు వున్నారు.

సమీరంసభ అనంతరం ఈ కార్మికులు పారిశ్రామిక ప్రాంతంలో పూర్తిగా నిలుపుదలగావెడుతూ రెండు ఫ్యాక్టరీల బాగాలకు, ఒక పోలీసు స్టేషనుకు నిప్పు పెట్టారు. పోలీసులు ఎరి కొన్ని ఫ్యాక్టరీలు, పబ్లిక్— ప్రయాణపు వాహనాలు ధ్వంసమైనట్టు పోలీసులు చెబుతున్నారు. వారిని అదుపులో పెట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఇటీవల ఒక ఫ్యాక్టరీ మూసివేసి కార్మికులకు నిరసనగా మొన్న ఈ సంఘటన జరిగింది. ఆ సందర్భంలో ఈ అల్లరులు జరిగాయి.

———:o:———

అయిదవ ప్రణాళికలో గోధుమసాగు అభివృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : అయిదవప్రణాళికా కాలంలో 3 కోట్ల 50 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించటానికై ప్రభుత్వం అనుసరించ దలచిన విధానాన్ని కూర్చి లోక్‌సభలో నేడు కేంద్ర ఆహార వ్యవసాయ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే వివరించారు.

శ్రీంక్కున్న వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో గోధుమసంటల విస్తరణ పథకాలు ఎక్కువగా అమలు జరుగుతుందని అన్నారు.

———:o:———

ప్రాచీన శివ గణేశ విగ్రహాలు స్వాధీనం

గ్వాలియర్, ఏప్రిల్ 9 : లక్షరూపాయలకు పైగా విలువైన పురాతన శివ, గణేశ రాతి విగ్రహాలను పోలీసులు నేడు యిక్కడ ఆగ్రా—బొంబాయి జాతీయ రహదారి పైగల సెమ్మి గ్రామం నుంచి స్వాధీనపరుచుకున్నారు.

ఈ విగ్రహాలు ఎనిమిది నుంచి 11వ శతాబ్దపు నాటివనీ, పోలీసులు యిద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 7వ తేదీన బీబీనగర్ — సికిందరాబాద్ రైలు మార్గం నిర్మాణం ప్రారంభోత్సవం చేశారు. దాన్ని చిత్రంలో ప్రధానమంత్రి శ్రీ జె. వెంగళరావు కూడా వున్నారు.

పూనాలో పాదరక్షల ప్రయోగంవార్త: ప్రధాని ఖండన

హైదరాబాద్, ఏప్రిల్ 9: పూనా తమపై పాదరక్షలు, రాళ్లు విసరబడినట్లుగా ఒక వార్తాసంస్థ (పి. టి. ఐ. రాసు) నివేదిక కొన్ని పత్రికలలో ప్రచురితమైనదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఖండించి, ఆ వార్తనట్టు, తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ రాకకి వ్యతిరేకత వ్యక్తపరుస్తూ పెట్టిన వార్తలు కూడా ప్రచురించబడినవి.

సింబయాసిస్ రైలుమార్గానికి శంకుస్థాపన చేశాక, జీబీనగర్‌లో బ్రహ్మాండమైన హింసాకాండలో ప్రధాని ప్రసంగిస్తూ, తమపై రాళ్లు, చెప్పులు విసరటం ఎన్నడూ జరుగలేదు, అయితే, కొన్ని పన్లు చేసినట్లు మాత్రం కనిపించిందని అన్నారు.

ప్రధానమంత్రి ఒక చోటికి రాకుండా చేయటం ఉద్యమిస్తుందని ఎవ్వరయినా సరే అనుకుంటే పొరపాటు. సర్వజనులు జరిపే ప్రజా సమస్యలను కోర్కెలనీ, అర్థం చేసుకోవటం ప్రధానమంత్రి విధ్యుక్తధర్మం అనీ, శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

తాము పూనా వెళ్లరాదని, ప్రధానమంత్రి తమ వ్యతిరేకతని ప్రకటించినప్పుడు, కాంగ్రెసు పార్టీ దానిని సవాలుగా స్వీకరించి, పూనాలో ప్రధానమంత్రిని, అక్కడి స్వాగతాలలో బహిరంగా చెప్పదగిన స్వాగతం లభించి తీరుతుందని పేర్కొనటం జరిగిందని, నిజంగా, పూనాలో అంతటి బ్రహ్మాండమైన ప్రజాసందోహం రావటం జరిగిందనీ, శ్రీమతి గాంధి తెలపజేశారు.

ఇట్టి ఉద్యమపరచే ఎత్తుగడలని ఎదుర్కొనటం కేవలము కాంగ్రెసువాదులు విధి మాత్రమే కాదు, అది ప్రజా సముదాయానికి సంబంధించిన విషయం, అని ఆమె పేర్కొన్నారు.

———:o:———

మహంతిపై అవినీతి ఆరోపణలు : కాంగ్రెసు అధ్యక్షుని ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: శ్రీ బిజూమోహన్ మహంతిపై అవినీతి ఆరోపణలు వున్నందుకే ఆయనకు ఒరిస్సా మంత్రివర్గంలో స్థానం లభించలేదని కొన్ని పత్రికలలో ప్రచురితమైన వార్తలను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాల్ శర్మ నిన్న ఖండించారు.

శాసనసభ సభాపతిగా ఒక సీనియర్ పార్టీ సభ్యుడిని ఎంపిక చేయవలసిన అగత్యం వుండటం చేత ఆయనను సభాపతి పదవికి తమ పార్టీ ఎంపిక చేసినట్లు శ్రీ శర్మ అన్నారు.

మధ్యప్రదేశ్‌లో రాగిగనుల త్రవ్వకానికి కొత్త పద్ధతి

మాస్కో, ఏప్రిల్ 9 : మధ్యప్రదేశ్‌లోని మలంజఖండ్ వద్ద గల రాగి గనులను వేగంగా త్రవ్వడం కోసం గనులను బహుళ సంఖ్యలో ప్రేలుళ్ళజరిపే ఒక ప్రతిపాదనను సోవియెట్, భారతీయ శాస్త్రవేత్తలు ఇప్పుడు పరిశీలిస్తున్నారు.

మలంజఖండ్ రాగి గనుల త్రవ్వకానికి సంబంధించిన ప్రాజెక్టు నివేదికను తయారు చేసే బాధ్యతను సోవియెట్ సంస్థకు గతనిడ్డా అప్పగించారు.

మలంజఖండ్ గనులలో 850 వేల టన్నుల రాగి ఖనిజం ఉన్నదని అంచనా, అయితే సాధ్యమైనా 30 వేల టన్నుల రాగిని ఉత్పత్తిని చేయవచ్చునని భావిస్తున్నారు. ఖనిజాన్ని అధికాధికంగా త్రవ్వి తీయడానికి గనులను బహుళ సంఖ్యలో ప్రేలుళ్ళజరిపేపద్ధతిని ఉపయుక్తంగా అనుసరించ వచ్చునని సోవియెట్ లోహశాస్త్రవేత్త శ్రీ బాత్జిగురిలివిచ్ అన్నారు. ప్రస్తుతం పరిశీలనలో ఉన్న ప్రతిపాదన ప్రకారం 1200000 క్యూబిక్ మీటర్ల శిలలను రాగి ఖనిజం కొండల నుంచి వేరు చేయడానికి 1400 టన్నుల ప్రేలుడు పదార్థాలను ఉపయోగించవలసి ఉంటుంది. భారత గనుల త్రవ్వకం చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ప్రేలుడు పదార్థాలను ఉపయోగించడం ఇదే మొదటిసారి. దీనివల్ల ఒక్కసారే కొండలో 50 మీటర్ల ప్రాంతం ముక్కలు ముక్కలయిపోతుంది. దీనికి 10 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. ఇదే సంప్రదాయ పద్ధతిలో చేయవలసివస్తే పెక్కు మాసాలు పడుతుంది. కొండ గర్భంలో త్రవ్వినదే పెద్ద సొరంగాలలో ప్రేలుడు పదార్థాలను ప్రయోగించి నిల్వ చేస్తారు. వాటిని వివిధ దశలలో ప్రేలడానికి అనువయిన ఏర్పాట్లు చేస్తారు. దీనివల్ల ప్రేలుడు పదార్థాలను లాభకరంగా వేళాపాట నిల్వచేయవలసిన పరిస్థితి తప్పిపోతుంది. ప్రేలుళ్లను 1975 మధ్య భాగంలో జరుపవచ్చునని సోవియెట్ శాస్త్రవేత్త చెప్పారు.

———:o:———

శాసనసభ ఉపఎన్నికలు

ఎం. జి. ఆర్., జగ్గయ్య ప్రచారం

మదరాసు, ఏప్రిల్ 9 : ఆంధ్రప్రదేశ్ శాసన సభకు జరగనున్న ఉపఎన్నికలకు తెలుగు ఆంధ్రప్రదేశ్ నిలబెట్టిన అభ్యర్థులకు మద్దతుగా ఆయా నియోజక వర్గాలలో సినీనటులు శ్రీ ఎం.జి.రామచంద్రన్, శ్రీ కొంగరజగ్గయ్య ప్రచార పర్యటనలు జరుపుతారని శ్రీ జి. పి. కొండయ్య తెలిపారు.

నిడదవోలు నియోజకవర్గంలో అన్నా డి.ఎం.కె. అభ్యర్థిని కె.ఆంధ్రప్రదేశ్ జరుగుతున్నది. రాజమండ్రి తెలుగుదేశం శ్రీ గౌతులచ్చన్నను నిలబెట్టింది. ఈ రెండు పార్టీల ప్రచారానికి ఎం.జి.ఆర్. ఈ నెల 20—25 తేదీల మధ్య రావచ్చునని శ్రీ కొండయ్య చెప్పారు.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో ఉపఎన్నికలు జరిగే 5 నియోజక వర్గాలలోనూ శ్రీ జగ్గయ్య ఈ నెల 15 తర్వాత పర్యటిస్తారని కూడా ఆయన చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha Krishna, Vijayawada.
Phones: 75667 & 75226.

నెహ్రూపై న్యాయమూర్తుల ఆక్షేపణ: సర్దార్ పటేల్ లేఖల సంపుటిలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తమపై ఆ తర్వాత భారత ప్రథమ ప్రధాన న్యాయమూర్తి అయిన శ్రీ హరిలాల్ కానియా అప్పట్లో గవర్నర్ జనరల్‌కి సంబంధిత పత్రాలు కోర్టు నివేదికలో ఆక్షేపణలు చేయటం మాని దిగ్భ్రాంతి చెందారు.

ఇది ఆ రోజులలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ శివప్రసాద్‌సిన్హాకు సంబంధించిన వ్యవహారం.

శ్రీ నెహ్రూ అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్, ఆ న్యాయమూర్తిని రాజీనామా అయినా చేయి, లేక న్యాయ దర్యాప్తు జరగటానికి సిద్ధపడవలసిందిగా అడిగినట్టు, శ్రీ హరిలాల్ కానియా తమ నివేదికలో పేర్కొన్నారు. ఇట్లా న్యాయస్థానాల స్వాతంత్ర్యానికి భంగకరంగా పరిపాలనా కార్యనిర్వాహకవర్గంలోని వారు వ్యవహరించటం సరికాదు. అని శ్రీ హరిలాల్ కానియా శ్రీ నెహ్రూకు వ్రాశారు.

శ్రీ నెహ్రూ కానియాకు జవాబువ్రాస్తూ "అనుచితం అయింది ఏమి చేశారో నాకు తెలియటం లేదనీ, మీ సలహా కావాలనీ కేక పోతే అట్టి తప్పులు తాము తిరిగి చేసే ప్రమాదం వుండనీ వ్రాశారు

నెహ్రూ—కానియా మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు, సర్దార్‌పటేల్ లేఖలు, ఉత్తరప్రత్యుత్తరాలు కడపటి సంపుటిలో ప్రచురించబడ్డవి. నెహ్రూ—కానియా లేఖల సమర్పణ శ్రీ నెహ్రూ శ్రీ పటేల్‌కి సంపించారట.

దర్యాప్తులో రిపోర్టు అయిన వాంగ్మూలాల నుంచి కొన్ని భాగాలను శ్రీ కానియా శ్రీ నెహ్రూకి సంపించారు. ఎవరి పైన దర్యాప్తు జరిగిందో ఆ న్యాయమూర్తి, ప్రమాణం చేసి, ప్రధానమంత్రి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి సమక్షంలో తమని రప్పించి వెంటనే రాజీనామా అయినా చెయ్యి లేదా న్యాయ దర్యాప్తుకి నిలబడ అని నిగ్గదీసి అడిగారని చెప్పారు. ఆ న్యాయమూర్తి ప్రవర్తన గురించిన ఫిర్యాదులపై దర్యాప్తు చేయవలసిందిగా శ్రీ నెహ్రూ తమని అడిగినట్టు అప్పటికి రిటైర్ అయిన అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. కె. వర్మ చెప్పారు.

నిర్దిష్టమైన ఆరోపణ ఆ న్యాయమూర్తికి తెల్పకుండా, ప్రధాన న్యాయమూర్తి లేని సమయంలో, ఆ విధంగా జరిగిన ఇంటర్వ్యూలు అనుచితమైనవని ఫెడరలు కోర్టు భావించినట్లుగా శ్రీ హరిలాల్ కానియా పేర్కొన్నారు.

అసలు ఆ న్యాయమూర్తిపై ఆరోపణ అని గురించి తమకి చెప్పింది అప్పటి అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియేననీ, ఆ న్యాయమూర్తిని రాజీనామా అయినా ఇవ్వాలి లేదా దర్యాప్తుకు నిలబడాలనిగానీ గట్టిగా అడగాలని సూచించింది కూడా ప్రధాన న్యాయమూర్తి యేననీ శ్రీ నెహ్రూ శ్రీ కనియాకి జవాబు వ్రాశారు.

ప్రధాన న్యాయమూర్తి స్పష్టంగా చేసిన అభ్యర్థనపైనే తాను ఆ న్యాయమూర్తిని పిలిపించటం జరిగిందని కూడా శ్రీ నెహ్రూ వ్రాశారు.

ఇంకా శ్రీ నెహ్రూ ఇలా వ్రాశారు : "వ్యక్తుల జ్ఞాపకశక్తిని బహుశా అప్పుడప్పుడు కోర్చోతారేమో ఈ విషయంలో ముందు చొరవ నేను తీసుకొన్నానని ప్రధాన న్యాయమూర్తి భావించినట్లు కనపడ్డది. నిజానికి దీన్ని గురించి ఆయనే స్వయంగా నా వద్దకి రెండుసార్లువచ్చి కలుసుకున్నారు. రెండు సార్లు కూడా, సర్వ మీరే తీసుకోవాలి అని నేను చెప్పాను. ప్రధాన న్యాయమూర్తి పట్టుబట్టటం చేతనే నేను చేసింది చేయటానికి ఉపక్రమించటం జరిగింది."

అయితే కానియా ఇచ్చిన జవాబు మాత్రం ఇప్పుడు ప్రచురింపబడ్డ లేఖలలో లేదు.

శ్రీ కానియాకి నెహ్రూ వ్రాసిన మొదటి లేఖ నకలును అందుకొని, సర్దార్ పటేల్ శ్రీ నెహ్రూకి ఇలా వ్రాశారు.

"మీరూ, పంత్‌జీ యీ సందర్భంలో తీసుకున్న చర్యపై న్యాయమూర్తులు వ్యాఖ్యానం చేయటం నాకు వింతగొలిపింది. ప్రతి న్యాయమూర్తి కూడా శ్రీ శివప్రసాద్‌సిన్హా తనే స్వయంగా రాజీనామా చేసి వైదొలగాలని ఏకగ్రీవంగా అభిలాష వ్యక్తం చేశారనే సంగతి నాకు తెలుసు. సరిగా అదే విధంగా మీరూ, శ్రీ పంత్‌జీ ఆయనకి సలహా ఇచ్చారు" అని శ్రీ సర్దార్‌పటేల్ శ్రీ నెహ్రూకి వ్రాశారు.

———:o:———

ప్రధాని ప్రసంగం కల్గించిన నిరాశ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 9 : ప్రధాని ఆంధ్రపర్యటన సమయంలో రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నుండి సుమారు 100 కోట్ల సహాయం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించగలరని అధికార అనధికారవర్గాలవారు గట్టిగా విశ్వసించారు.

అయితే ప్రధాని 100 కోట్ల రూపాయల ఖర్చు అయ్యే ప్రాజెక్టుల నిర్మాణానికి శంకుస్థాపన మాత్రమే చేశారు. ఈ సాయంత్రం ఇబ్రహీంపట్నం బహిరంగ సభలోనైనా సహాయం పై ప్రకటన చేయగలరని అందరూ ఆశించారు. కాని ఆమె ప్రసంగంలో యీ ప్రస్తావన లేకపోయే. తప్పటికి వివిధ వర్గాల వారు నిరాశచెందారు.

హిందీ, ఇంగ్లీషు చెరిసగం ప్రసంగం

హైదరాబాద్, ఏప్రిల్ 9 : ఇక్కడి గాంధిభవన్‌లో ప్రధానమంత్రిని చూడడానికి వచ్చిన కాంగ్రెసు వాదులతో, ప్రధానమంత్రి ఏ భాషలో మాట్లాడారో అనే విషయంలో రెండు అభిప్రాయాలు వెల్లడికాగా, రాజీ పరిష్కారంగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి హిందీ, ఇంగ్లీషు రెండు భాషలలో మాట్లాడారు.

శ్రీమతి గాంధి హిందీలో తమ ప్రసంగాన్ని మొదలెట్టి వెంటనే అగి, హిందీలో మాట్లాడాలా ఇంగ్లీషులో మాట్లాడాలా ? అని ప్రేక్షకులని అడిగారు. అయితే సభ్యులలోని ఏకాభిప్రాయం వెల్లడికాలేదు. కొందరు హిందీ అనీ, ఇంకా కొందరు ఇంగ్లీషు అనీ వరుసగా కేకలు వేశారు.

ప్రధాని నవే, తెరసగం" అని సభ్యులకు చెప్పి మొదట హిందీలో కొంతసేపు మాట్లాడి, ఆ తర్వాత ప్రసంగాన్ని ఇంగ్లీషులో చేశారు.

WANTED

అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, డిప్యూటీ ఆఫీస్ అసిస్టెంట్స్, టెక్నాలజిస్ట్స్, ఎకౌంటెంట్స్, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ మరియు ఎల్. సి. ఇ., ఎల్. ఎం. వి. స్థానంలో అభ్యర్థులు కావలెను. వివరములకు 0—40 పైసల కవరు పంపి పొందవచ్చును.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,
G. I. T. Marine, Auto Technology
సుంకరవీధి, రాజమండ్రి—1

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TL

సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని శుభ్రమైన క్షౌరాలను
సమకూర్చే బ్లేడ్



సిల్వర్ ప్రిన్స్
కొరికి చేసుకొన్న ప్రతిసారి
ఆనందానుభూతినందేందుకు
Grant.6.TL

మదురా బట్టలతో
తయారు చేయబడిన
దుస్తులను ధరించేవారు
నూటికి ఒక్కరే.

వారేమరి
నాశి రకాలతో
రాజీ పడనివారు

మదురా బట్టలు
మదురా మిల్స్
మదురై, దక్షిణ ఇండియా.
8 TEL
డిస్ట్రిబ్యూటర్లు: మదురా సారీ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్, విజయవాడ—1.
మదురా సారీ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్, మద్రాసు-1.
షో రూమ్: వెల్టనాడ్ ఎంపోరియం, 40, మౌంట్‌రోడ్, మద్రాసు—600002.

SISTA'S-DIL-404 TL
క్రూక్స్
లాక్టో-కేలమైన్ లగ్జరీ టాల్క్
ప్రతి పెద్ద డబ్బాలో ఒక అందమైన
ఎయిర్‌టైట్ ప్లాస్టిక్ డిష్

డుఫార్-ఇంటర్‌ఫాస్ లిమిటెడ్, బొంబాయి 400 018